జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :231 పేజీలు 8 వెల : 5 ఆదివారం 31 మే 2026

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
ఉదయం న్యూస్ UM TV
Contact : 94401 40418, 63038 17489

2లో..

మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి

మరో 40మందికి తీవ్ర గాయాలు

సాంకేతికతో సాధ్యాసాధ్యాలను పరిశీలించండి

గోదావరి కాలుష్యాన్ని తొలగించేందుకు యత్నం

పల్నాడులో పర్యటించి జిందాల్ ప్లాంట్‌ను పరిశీలించిన పవన్

జిందాల్ తరహాలో వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు

పల్నాడు:జిందాల్ పరిశ్రమ తరహాలోనే గోదావరి నదీ కాలుష్యాన్ని అరికట్టేందుకు సాంకేతికతను ఎలా అనుసంధానం చేయవచ్చో పరిశీలించాలని అధికారులను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో చెత్తను వేరు చేసి, దాన్ని విద్యుత్ తయారీకి ఉపయోగించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. రాష్ట్రంలో రోజూ ఉత్పత్తి అవుతున్న వ్యర్థాలను సద్వినియోగం చేసుకునేలా మరిన్ని 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్ల ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని సూచించారు. పల్నాడు జిల్లా కొండవీడు పరిధిలోని జిందాల్ 'వేస్ట్ టూ ఎనర్జీ' ప్లాంట్‌ను ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ప్లాంట్‌లో చెత్తను సేకరించడం దగ్గర నుంచి బాయిలర్‌లో అది బూడిదగా మారే వరకూ.. పక్రియను ఆసక్తిగా పరిశీలించారు. చెత్త నుంచి విద్యుత్ తయారీ విధానంపై ప్లాంట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో భాగంగా అధికారులు, ఎ÷-లాంట్ నిర్వాహకులకు ఉప ముఖ్యమంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇందుకోసం దేశంలోనే అత్యంత స్వచ్ఛమైన నగరంగా పేరొందిన 'ఇండోర్ మోడల్' తరహాలో చెత్తను పద్ధతిగా, పారదర్శకంగా వేరు చేసేలా కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

మరోవైపు..

ప్లాంట్ అధికారులు ఉప ముఖ్యమంత్రికి అంతర్జాతీయ, జాతీయ స్థాయి గణాంకాలను వివరించారు. సింగపూర్‌లో మొత్తం విద్యుత్ ఉత్పత్తిలో 2.8 శాతం కేవలం ఇలాంటి చెత్త ప్లాంట్ల నుంచే లభిస్తోందని పవన్ కల్యాణ్ దృష్టికి తీసుకొచ్చారు. దీంతో పాటు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ గ్రిడ్‌తో ఈ వ్యర్థ ఆధారిత విద్యుత్ ప్లాంట్ల అనుసంధానం చాలా అద్భుతంగా ఉందని అధికారులు ప్రశంసించారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ సరఫరా వృథా శాతం అత్యంత తక్కువగా ఉండటం విశేషమని డిప్యూటీ సీఎంకు ఈ సందర్భంగా అధికారులు తెలియజేశారు.

గొడ్డలి పార్టీ అంశం.. సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోంది: చంద్రబాబు

అమరావతి: గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్ది సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారు. మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు. వీళ్లు మాత్రం గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారు? వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉంది. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉంది. ఆమె పోరాటం వల్లే ఇప్పటికీ ఆ హత్య కేసు సజీవంగా ఉంది. నేటి తరానికి కూడా వీళ్ల హత్యా రాజకీయాలు తెలుస్తున్నాయి"నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లులపై కేంద్రం పట్టుదలగా ఉంది. ఇవి దేశ రాజకీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి. రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. బిల్లులను గతంలో వ్యతిరేకించిన వారి ఆలోచనలు ఇప్పుడు మారొచ్చు. తెదేపా ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మహిళలకు మొదటినుంచి మా పార్టీ అండగా ఉంది.

ఖరీఫ్‌కు 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధం

90 శాతం రాయితీపై రైతులకు అందజేత

మంత్రి గుమ్మడి సంధ్యారాణి వెల్లడి

2లో..

కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

2లో..

3న ప్రమాణ స్వీకారానికి పార్టీ నిర్ణయం

డికెను సిఎల్‌పి నేతగా ప్రతిపాదించిన సిద్ధరామయ్య

నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

పత్రికా కథనాలతో స్పందించిన అధికారులు

పంచాయతీ ఆఫీసుకు ట్రాక్టర్ దేవీపట్నం మండలం

ఇందుకూరు పంచాయతీ ఉదయం వార్త కు స్పందన

ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం

- మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను
- ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పకుంటా
- లేపకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పకుంటుందా
- రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీష్ రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ధి కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం.

2లో..

మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు

బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు

కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు

మీడియా సమావేశంలో మండిపడ్డ కిషన్ రెడ్డి

పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది.

హైదరాబాద్: మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని

మిగతా 2లో

గ్రీన్‌కార్డు దరఖాస్తు దారులకు ఊరట

నిబంధనలపై అమెరికా యూటర్న్

వాషింగ్టన్:శాశ్వత నివాస హక్కు కోసం దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా తమ స్వదేశాలకు తిరిగి వెళ్లాలని ఇటీవల ప్రకటించిన అమెరికా ప్రభుత్వం తాజాగా వెనక్కి తగ్గింది. ఆ నిబంధన అందరికీ వర్తించదని, దరఖాస్తును బట్టి ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని అమెరికా హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం తాజాగా ప్రకటించింది. తాత్కాలిక వీసాలపై ఉన్నవారు గ్రీన్ కార్డ్ పొందాలంటే తమ స్వదేశంలోనే దరఖాస్తు చేసుకోవాలని గత వారం అమెరికా పౌరసత్వ, వలస సేవల సంస్థ మార్గదర్శకాలు విడుదల చేసింది. ఈ ప్రకటనతో హెచ్1బీ వీసాదారులు, విదేశీ విద్యార్థులు, తాత్కాలిక ఉద్యోగుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. దీనిపై తాజాగా డీహెచ్ఎస్ వివరణ ఇచ్చింది. ఈ నిబంధన ఎప్పట్నుంచో ఉందని, ఇమిగ్రేషన్ అధికారులకు తమ విచక్షణాధికారాన్ని గుర్తు చేయడానికే గత వారం తాము మార్గదర్శకాలు విడుదల చేశామని తెలిపింది. రఖాస్తుదారుడి పరిస్థితులు, ఆర్థిక ప్రయోజనాలు, జాతీయ ప్రయోజనాల వంటి అంశాలను పరిశీలించి అతడు అమెరికాలో ఉండాలా, స్వదేశానికి వెళ్లాలా అనే విషయంపై ఇమిగ్రేషన్ అధికారులు నిర్ణయం తీసుకుంటారని డీహెచ్ఎస్ తెలిపింది

(ఉసుని అజీసట ఖసనీఇ।బబ). ప్రత్యేకించి అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు చేసే లేదా జాతీయ ప్రయోజనాలకు సంబంధించిన ఉద్యోగాల్లో ఉన్నవారికి మినహాయింపులు లభించే అవకాశం ఉందని యూఎస్‌సీఐఎస్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చింది.

ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం

హైదరాబాద్: తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు మీటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆర్ఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్దికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆర్ఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ మీటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడిహట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ మీద ఒట్టేసి.. బీఆర్ఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ మీటింగ్ వదిలేసి ఆయన ఢిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆర్ఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎస్ఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినామి సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినామిదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబినేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచ్ఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

కాళేశ్వరంను పడావు పెట్టడం సరికాదు



పెద్దపల్లి: లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రస్తుతం రైతులకు, ప్రజలకు పనికి రాకుండా పోయిందని హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ విమర్శించారు. ప్రాజెక్టుకు అవసరమైన మరమ్మతులు చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి కనిపించడం లేదని ఆరోపించారు. బండారు దత్తాత్రేయ గోదావరిఖనిలో పర్యటించి కాళేశ్వరం ప్రాజెక్టు పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజ్‌పై నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ ఇప్పటికే స్పష్టమైన నివేదిక ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని రైతులు సాగునీటి కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని దత్తాత్రేయ తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు ప్రధాన బ్యారేజీల్లో ప్రస్తుతం నీరు లేకపోవడం ఆందోళనకర విషయమ న్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేసి, రైతులకు సాగునీరు అందించే చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించడం రాష్ట్ర ప్రభుత్వ బాధ్యత అని బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు.

మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

నేరుగా కొనదు.. మీ దద్దమ్మ తనం కేంద్రం మీద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కమీషన్లు, భూ దందాల మీద ఉన్న దృష్టి రైతుల మీద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కమీషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశ వ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది. ఇక్కడ పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు.

బంగారానికి తగ్గుతున్న డిమాండ్

మరోమారు స్వల్పంగా తగ్గిన ధరలు

ముంబయి: దేశంలో బంగారానికి డిమాండ్ భారీగా పడిపోయింది. పసిడి విక్రయాలు 70 శాతం తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో ధరలు తగ్గుముఖం పడుతున్నాయి. శుక్రవారం హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,640 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,44,500 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,18,230 రూపాయల వద్ద ట్రేడ్ అయింది. శనివారం బంగారం ధరలు భారీగా తగ్గాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై రూ. 600.. 22 క్యారెట్ల బంగారంపై రూ. 550 .. 18 క్యారెట్ల బంగారంపై రూ. 450 తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 11 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,57,040 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,950 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,780 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది.

పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం

హైదరాబాద్: దేశంలో నీట్ పరీక్షల అక్రమాలపై రేగిన వివాదం ఇంకా చల్లబడకముందే, భారతీయ విద్యా వ్యవస్థ ప్రతిష్టను మరింత మసకబారుస్తూ సీబీఎస్ఈ 12వ తరగతి ఫలితాల వివాదం తెరపైకి వచ్చిన సంగతి తెలిసిందే. ఇటీవలే విడుదలైన సీబీఎస్ఈ ఫలితాలలో డిజిటల్ మూల్యాంకనం లోపాల కారణంగా తీవ్ర గందరగోళం నెలకొంది. ఈ మార్కుల తారుమారు వ్యవహారం దేశవ్యాప్తంగా దాదాపు 18.5 లక్షల మంది విద్యార్థులను, వారి తల్లిదండ్రులను తీవ్ర ఆందోళనలో ముంచెత్తింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కేంద్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయం కోసం ఉద్యమంగా పోరాడుతున్న విద్యార్థులకు తన పూర్తి మద్దతును ప్రకటిస్తూ.. దేశ భవిష్యత్తును ఇలాంటి కుళ్ళిన, అసమర్థ వ్యవస్థల మీద ఎంతమాత్రం నిర్మించలేమని హెచ్చరించారు. ఈ మొత్తం వ్యవహారంలో గతంలో తెలంగాణను కుదిపేసిన ఒక చేదు జ్ఞాపకం మళ్లీ తెరపైకి వచ్చిందని కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. 2019లో తెలంగాణలో ఇంటర్మీడియట్ ఫలితాలను అస్తవ్యస్తం చేసి, పలువురు విద్యార్థుల ఆత్మహత్యలకు కారణమైన 'గ్లోబరేనా' సంస్థే ఇప్పుడు కేవలం తన పేరును మార్చుకుని, సీబీఎస్ఈ నుంచి అంతకంటే పెద్ద కాంట్రాక్ట్‌ను దక్కించుకోవడం అత్యంత దురదృష్టకరమని మండిపడ్డారు. కేంద్ర బోర్డు నిర్లక్ష్యం వల్లే ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇంత పెద్ద గందరగోళం నెలకొందని విమర్శించారు.

నాడు గ్లోబరేనా వ్యవహారంలో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహరిం చిందని కేటీఆర్ గుర్తుచేశారు. లోపాలను వెలికితీసేందుకు తక్షణమే ముగ్గురు నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేశామని, ఆ కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా తప్పు చేసిన సంబంధిత అధికారులను పదవుల నుంచి తక్షణమే తొలగించామని కేటీఆర్ వివరించారు. అంతేకాకుండా, బాధ్యురాలైన సదరు సంస్థపై కోర్టులో చట్టపరమైన క్రిమినల్ చర్యలు కూడా తీసుకున్నామని ప్రస్తావించారు. ఇంతటి చెడ్డ పేరు ఉన్న ఒక అసమర్థ సంస్థను సీబీఎస్ఈ బోర్డు ఎలా నమ్మిందని కేటీఆర్ ప్రశ్నించారు. కేవలం ఆ సంస్థకు లబ్ది చేకూర్చేందుకే బోర్డు తన నిబంధనలను పదే పదే మార్చిందని ఆయన ఆరోపించారు. ఒక చిన్న పేరు మార్పు పక్రియతో పాత తప్పులను దాచిపెట్టి, లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో, భవిష్యత్తుతో ఆడుకోవడం క్షమించరాని నేరమని స్పష్టం చేశారు. నిరుద్యోగం, పరీక్షల లీకేజీలు, తప్పుడు మూల్యాంకనాలతో దేశంలోని విద్యార్థుల జీవితాలను అంధకారంలోకి నెట్టేస్తున్నారని, లక్షలాది మంది మానసిక క్షోభకు కారణమైన ఈ మార్కుల వివాదానికి కేంద్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర విద్యాశాఖ మంత్రి కచ్చితంగా దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. బాధితులైన విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉండి పోరాడుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

మధ్యప్రదేశ్‌లో ఘోర ప్రమాదం

ట్రాక్టర్ బోల్తా పడి ఆరుగురు మృతి మరో 40మందికి తీవ్ర గాయాలు

భోపాల్: మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. 50 మంది ప్రయాణికులతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడటంతో ఆరుగురు మరణించారు. 40 మందికిపైగా గాయపడ్డారు. ఈ ఘటన మధ్యప్రదేశ్, అనుప్పూర్ జిల్లా, గింజ్రి గ్రామ పరిధిలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పడానియా గ్రామానికి చెందిన 50 మందికి పైగా స్థానికులు ఒక మతపరమైన కార్యక్రమం కోసం బిజోరా గ్రామానికి ట్రాక్టర్‌లో బయల్దేరారు. వీరంతా వెనుక ట్రాక్టర్‌లో ఉన్నారు. ఈ క్రమంలో గింజ్రి గ్రామం వద్దకు రాగానే ట్రాక్టర్ ట్రాలీ అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో ట్రాక్టర్‌లోని వారంతా ట్రాలీ కింద చిక్కుకుపోయారు. ఒకరిమీద ఒకరు పడిపోయి, తీవ్ర గాయాలపాలయ్యారు. ప్రమాద తీవ్రత చాలా ఎక్కువగా ఉంది. ఈ ఘటనలో ఆరుగురు మరణించగా, 40 మందికిపైగా గాయపడ్డారు. ప్రమాదంపై సమాచారం అందుకున్న స్తానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. స్థానికులు కూడా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి చికిత్స కోసం తరలించారు. వీరిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉండటంతో జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించారు. బాధితులకు చికిత్స కొనసాగుతోంది. ఈ ప్రమాద ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. మరోవైపు ఈ ప్రమాదంపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షల సాయం ప్రకటించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

ఖరీఫ్‌కు 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలు సిద్ధం

విజయనగరం:జిల్లాలో ఖరీఫ్ సాగుకు అవసరమైన 22,348 క్వింటాళ్ల వరి విత్తనాలను సిద్ధం చేసినట్లు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఇందులో 8,883 క్వింటాళ్ల వరి విత్తనాలను గిరిజన రైతులకు 90 శాతం రాయితీపై అందజేస్తున్నట్లు చెప్పారు. అలాగే పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలను ఎస్టీ రైతులకు 90 శాతం, ఇతర రైతులకు 50 శాతం రాయితీతో పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.రైతులకు నాణ్యమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు, పచ్చిరొట్ట ఎరువుల విత్తనాలు సకాలంలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పేర్కొన్నారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 802 టార్పాలిన్లు, 14 ఆయిల్ ఇంజన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా మంత్రి సాలూరు మెంటాడ వీధిలోని 1, 2 వార్డుల్లో కాలువలు, వీధుల పరిశుభ్రత కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజలతో మమేకమవుతూ వీధుల్లో అరుగులపై కూర్చొని మహిళలతో కలిసి కాఫీ తాగారు. ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంగా మంత్రి స్కూటర్‌పై కార్యక్రమ స్థలానికి చేరుకోవడం ఆకర్షణగా నిలిచింది. అనంతరం ఖరీఫ్-2026 సీజన్‌కు రైతులకు భారీ ఎత్తున రాయితీ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ప్రకృతి వ్యవసాయ కార్యాచరణ పుస్తకాన్ని మంత్రి ఆవిష్కరించారు. సాలూరు నియోజకవర్గ రైతులకు 8,100 ఖఓఆ÷ూ కిట్లను కూడా పంపిణీ చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా నేల సారవంతత పెరగడంతో పాటు భూమిలో తేమ నిల్వ ఉండి, రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన హౌసింగ్ పీడీ, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ సేవలు అభినందనీయం

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

కర్నూలు, మే 30:- ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసిన హౌసింగ్ పీడీ చిరంజీవి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డి.మహదేవ రావు సేవలు అభినందనీయమని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి తెలిపారు.

శనివారం కలెక్టరేట్ లో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.చిరంజీవి, ఆయుష్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డి.మహదేవ రావు లు రేపు పదవీ విరమణ పొందనున్న సందర్భంగా కలెక్టర్ వారిని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలో టి. చిరంజీవి, డి.మహదేవ రావు లు నిబద్ధత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధానంతో విధులు నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించారని కలెక్టర్ కొనియాడారు.. హౌసింగ్, ఆయుష్ శాఖల ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ, గృహ నిర్మాణ కార్యక్రమాల విజయవంతమైన అమలులో వారు విశేష కృషి చేశారని కలెక్టర్ పేర్కొన్నారు. సుదీర్ఘకాలం ప్రభుత్వ సేవలో పనిచేసిన వారి అనుభవం, పరిపాలనా నైపుణ్యం సహోద్యోగులకు ఆదర్శప్రాయమన్నారు. ఉద్యోగ జీవితంలో సాధించిన విజయాలు, ప్రజా సేవ పట్ల చూపిన అంకితభావం పదవీ విరమణ అనంతరం కూడా అందరికీ స్ఫూర్తిగా నిలుస్తాయని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం టి.చిరంజీవికి, డి.మహదేవ రావు లకు శాలువా కప్పి కలెక్టర్ ఘనంగా సత్కరించారు. అనంతరం వారికి ఆరోగ్యకరమైన, ఆనందకరమైన పదవీ విరమణ జీవితం ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు..అనంతరం ఆయా శాఖల అధికారులు సునయన ఆడిటోరియంలో సంబంధిత అధికారులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ బాలచంద్రారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సునీత, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, ఉపాధి కల్పనాధికారి దీప్తి, డ్వామా ఏపీడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

కర్నాటక సిఎల్‌పి నేతగా డికె ఏకగ్రీవ ఎన్నిక

బెంగళూరు:కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నేతగా ఎన్నికైన డీకే శివకుమార్ జూన్ 3న ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ మేరకు ఆయన ప్రమాణ తేదీ అధికారికంగా ఖరారైంది. జూన్ 3న కర్ణాటక సీఎంగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేస్తారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ శనివారం సాయంత్రం ప్రకటించారు. సీఎల్‌పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం మీడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్‌పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్‌పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అదికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం

సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు పక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్

ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.

బీసీలు చైతన్యం కాకపోవడం వల్లనే రాజ్యాధికారానికి దూరమవుతున్నాము. పొలిటికల్ అధ్యక్షుడు దన్నోజు అరవింద్ చారి.

ఉదయం న్యూస్ వనపర్తి

రాజ్యాధికార దిశగా ముందుకు వెళ్లేందుకే విస్తృతమైన బీసీ పొలిటికల్ జేఏసీ కమిటీలు.బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి.

నాగర్ కర్నూల్ జిల్లాలో ఎండబెట్ల మరియు తాడూరు మండలంలో బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీవిద్య గౌడ్ సీతారాల కలిసి శనివారం రోజున బిసి పొలిటికల్ జేఏసీ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

నాగర్ కర్నూల్ టౌన్ ప్రెసిడెంట్ గొడుగు రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ సి, దశరథం, మహిళా కార్యదర్శి గొడుగు, శివమ్మ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ మహేష్, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, టౌన్ యూత్ ప్రెసిడెంట్ రాములు నాగర్ కర్నూల్ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

తాడూరు మండల అధ్యక్షులుగా యార రమేష్ చిన్న, ఉపాధ్యక్షులు భరత్ కుమార్, సలహాదారులుగా తిరుపతయ్య, బుచ్చయ్య, సోషల్ మీడియా శివ, తాడూరు మండలం మహిళ అధ్యక్షురాలుగా అనిత, వర్కింగ్ ప్రెసిడెంట్ వై, మల్లేష్, యూత్ ప్రెసిడెంట్ జి, కురుమయ్య, మహిళ జనరల్ సెక్రెటరీగా ఎం, హర్షిత ను తాడూర్ కమిటీ లో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ బీసీలకు స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు దాటుతున్నప్పటికీ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు బీసీలకు ఏ రైతు ఉన్నవో రిజర్వేషన్లు కానివ్వండి విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో మనకు రావాల్సిన వాటా మనకు రాకపోవడం మనము రాజకీయంగా లేకపోవడం వల్లనే ఈ రాజ్యాన్ని కొన్ని సామాజిక వర్గాలు మాత్రమే పరిపాలిస్తున్నారు కాబట్టి మనము అన్ని రంగాల్లో వెనుకబాటుతనంగానే మిగిలిపోయాము అన్నారు. అందుకే బీసీ పొలిటికల్ జేఏసీ విస్తృత స్థాయి కమిటీలు వేసి గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు బీసీలు ఏకతాటి పైకి వచ్చి పోరాడవలసిన సందర్భం ఉన్నది. అదేవిధంగా ఓటు చైతన్యం చేస్తూ మన ఓట్లు మనమే వేసుకుని చట్టసభల్లోకి వెళ్ళే విధంగా కృషి చేయాలని కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

తెలంగాణ ఉద్యమకారుల సదస్సుకు భారీగా తరలిరావాలి: మండ్ల దేవన్న నాయుడు హైదరాబాద్‌లో 31న కేకే కమిటీ సభ్యులతో సమావేశం.

ఉదయం న్యూస్ వనపర్తి.

హైదరాబాద్‌లో ఈ నెల 31న బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల సదస్సు, కేకే కమిటీ సభ్యులతో జరిగే సమావేశాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల దేవన్న నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగే ఈ సమావేశంలో కేకే కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక కమిటీతో చర్చలు జరగనున్నాయని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో ఉద్యమకారులను నిర్లక్ష్యం చేసిందని, వారి సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయడంతో పాటు గుర్తింపు కార్డులు, 250 గజాల ఇంటి స్థలాలు అందిస్తామని ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ఉద్యమకారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. వనపర్తి జిల్లా ఉద్యమకారులు పెద్ద సంఖ్యలో సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బద్వేలు మున్సిపల్ కమిషనర్ను సన్మానించిన డిసిసిబి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి

బద్వేల్ మున్సిపాలిటీ అభివృద్ధికి విశేషంగా కృషి చేసిన మున్సిపల్ కమిషనర్ వి.వి. నరసింహారెడ్డి వ్యక్తిగత కారణాల రీత్యా సెలవుపై వెళ్లడం బాధాకరమని, వారి హయాంలో పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని,ప్రజలకు మెరుగైన సేవలు అందాయని కమీషనర్ ను ఉమ్మడి కడప డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు డైల్ యువర్ కమీషనర్ వంటి కార్యక్రమాలు ప్రవేశపెట్టి పారిశుద్ధ్య నిర్వహణలో ,లైటింగ్ , వాటర్ సప్లై మరియు పట్టణ అభివృద్ధిలో ఆయన చూపిన చొరవ ప్రశంసనీయమని పేర్కొన్నారు . ప్రజల పట్ల అంకితభావంతో పనిచేసే ఇలాంటి కమిషనర్లు చాలా అరుదుగా ఉంటారని అభినందించారు .ఈ సందర్భంగా వి.వి. నరసింహారెడ్డిని ఘనంగా సన్మానించి, వారి సేవలను ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు. అలాగే, "సెలవుల అనంతరం మళ్లీ బద్వేల్ మున్సిపాలిటీలోనే విధులు చేపట్టి, పట్టణ అభివృద్ధి ని కొనసాగించాలని మా ఆకాంక్ష" అని ఉమ్మడి కడప జిల్లా డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి కోరారు.

నేడు శాతవాహన విశ్వవిద్యాలయం నిర్వహించే తెలంగాణ శారీరక విద్య ఉమ్మడి ప్రవేశ పరీక్ష 2026 (TG PECET-2026) ప్రారంభం

కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్ , మే 30 :

కరీంనగర్ శాతవాహన యూనివర్సిటీ స్పోర్ట్ మైదానం లో ఆదివారం ఉదయం 6:30 గంటలకు ప్రారంభమయ్యే తెలంగాణ శారీరక విద్య కోసం ఉమ్మడి ప్రవేశ పరీక్ష టి జి పి ఈ సెట్ 2026 ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ఉన్నత విద్యా మండలి చైర్మన్ ఆచార్య బాలకృష్ణారెడ్డి, సెక్రటరీ ఆచార్య శ్రీరామ్ వెంకటేష్, శాతవాహన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్, కన్వీనర్ ఆచార్య రాజేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య సతీష్ కుమార్, ఓ ఎస్ డి టు వి సి డా. హరికాంత్, స్పోర్ట్స్ బోర్డు సెక్రటరీ, డా.నజిముద్దీన్ మునవర్ ఇతర అతిథులు పాల్గొంటారని విశ్వవిద్యాలయం కన్వీనర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి మీడియా ప్రతినిధులందరూ హాజరై, విస్తృత ప్రచారం కల్పించవలసిందిగా సాదరంగా ఆహ్వానిస్తున్నామని ఆ ప్రకటన లో తెలిపారు.

పోలీస్ శాఖకు మీరు అందించిన సేవలు చిరస్మరణీయం

పదవీ విరమణ తర్వాత ఆరోగ్యంపై దృష్టి సారించాలి

మే నెలాఖరున పదవీ విరమణ పొందనున్న పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించి ఆత్మీయ వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు,

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

క్రమశిక్షణ, అంకితభావంతో నిర్విరామంగా సేవలందించి పదవీ విరమణ పొందడం అభినందనీయమని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు పేర్కొన్నారు. మే నెలాఖరున పదవీ విరమణ పొందనున్న 4 మంది ఎస్.ఐ లు, ఒక ఏ.ఎస్.ఐ , ఒక హెడ్ కానిస్టేబుల్ లను శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందచేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ గారు మాట్లాడుతూ తమ విధి నిర్వహణ కాలంలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో మీ కృషి అభినందనీయమన్నారు. అప్పటి పరిస్థితులను ధీటుగా ఎదుర్కొంటూ కుటుంబాలకు దూరంగా విధులు నిర్వహించడం మామూలు విషయం కాదని, ఎన్ని ఇబ్బందులున్నా, సమస్యలున్నా బాధ్యత అనేది పోలీస్ శాఖలో సమస్యలను అధిగమించేలా చేస్తుందన్నారు. పదవీ విరమణ తర్వాత కుటుంబ సభ్యులతో గడుపుతూ ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ సూచించారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా తనను సంప్రదించవచ్చని జిల్లా ఎస్.పీ గారు తెలిపారు.

పదవీ విరమణ సన్మానం పొందిన పోలీస్ సిబ్బంది:

1. శేషశయన రావు, ఎస్.ఐ , రెడ్ సాండర్స్ టాస్క్ ఫోర్స్, కడప.
2. ఎం.శ్రీధర్ బాబు,ఎస్.ఐ , డి.టి.సి
3. పి.సి జయగోపాల్, ఎస్.ఐ , పి.సి.ఆర్, కడప.
4. ఎ.రామకృష్ణ, ఎస్.ఐ, డి.ఎస్.బి , కడప.
5. టి.పి. ప్రసాద్, ఏ.ఎస్.ఐ , కడప వన్ టౌన్ పి.ఎస్
6. వెంకట రాయుడు, హెచ్.సి 407, కడప వన్ టౌన్ పి.ఎస్.

కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) శ్రీ కె.ప్రకాష్ బాబు గారు, ఏ.ఆర్ అదనపు ఎస్.పీ శ్రీ బి.రమణయ్య, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి శ్రీ ఎన్.సుధాకర్ గారు, డి.పీ.ఓ ఏ.ఓ జి.సుజాత, సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయక్, పోలీస్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, పదవీ విరమణ పొందిన వారి కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

40 లక్షల నిధులతో నిర్మించిన బ్రిడ్జిను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలియజేసిన జొన్నగిరి గ్రామ ప్రజలు.

తుగ్గలి/మద్దికేర:ఉదయం న్యూస్

: తుగ్గలి మండల పరిధిలోని గల జొన్నగిరి గ్రామంలో 40 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన బ్రిడ్జిలు పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు శనివారం రోజున ప్రారంభించారు.ఈ సందర్భంగా జనగానికి గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు జొన్నగిరి గ్రామ టిడిపి నాయకులు బాణాసంచాలను పేలుస్తూ శాలువాను కప్పి పూల మాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 40 లక్షల రూపాయలతో నిర్మించిన బ్రిడ్జి,బ్రిడ్జి ఇరువైపులా రోడ్డుకు సంబంధించిన శిలాఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించి జొన్నగిరి గ్రామ ప్రజలకు అంకితం చేశారు.కూటమి ప్రభుత్వంలో గ్రామాలలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా జొన్నగిరి గ్రామ ప్రజలు పత్తికొండ శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం ద్వారా జొన్నగిరి నుండి మద్దికేర మండలంలోని గల బొమ్మనపల్లి తదితర గ్రామాలకు వెళ్ళుటకు ప్రజలకు ఇబ్బందులు తొలగాయని వారు తెలియజేశారు. అదేవిధంగా మద్దికేర మండల పరిధిలోని బొమ్మనపల్లి గ్రామం నందు 32 లక్షల నిధులతో నిర్మించిన పంచాయతీ కార్యాలయమును,హంపా గ్రామం నందు 19.20 లక్షల నిధులతో నిర్మించిన విలేజ్ క్లినిక్ ను పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పిఆర్డిఈ శేషయ్య, ఎంపీడీవో విశ్వమోహన్,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,వీఆర్వో కాశీరంగస్వామి పంచాయతీ కార్యదర్శి నారాయణ స్వామి,జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బత్తిన వెంకట రాముడు, కాంట్రాక్టర్ కొత్తూరు శివరాముడు,కాంట్రాక్టర్ మురళీమోహన్ రెడ్డి,ఉప్పర్లపల్లె సొసైటీ చైర్మన్ అప్పా వేణు,బాలన్న,మనోహర్ చౌదరి,వెంకటస్వామి,మాజీ సర్పంచ్ ఓబులేసు,మండలం అధ్యక్షులు తిరుపాల్ నాయుడు,ఉపాధ్యక్షుడు వెంకటరాముడు చౌదరి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు కృష్ణ,పత్తికొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తుగ్గలి రంగా,హోటల్ మల్లి,నీలా మనోహర్, లక్ష్మణ స్వామి,రాము నాయక్,పగిడిరాయి డీలర్ సుంకన్న,మాజీ ఎంపీటీసీ వల్లే వెంకటేష్,కిష్టయ్య తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జొన్నగిరి ఎస్సై మల్లికార్జున తమ పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

యమునా నది పుష్కరాలు - 2026: ప్రాముఖ్యత మరియు విశిష్టత

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

భారతీయ సంస్కృతిలో నదులకు, ప్రకృతికి అత్యున్నత స్థానం ఉంది. నదులను కేవలం నీటి వనరులుగా కాకుండా జీవనదాతలుగా, తల్లులుగా పూజించే గొప్ప నాగరికత మనది. ఈ నేపథ్యంలో 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాల పండుగకు ఎంతో ప్రాధాన్యత ఉంది. 2026 సంవత్సరంలో పవిత్ర యమునా నది పుష్కరాలు జూన్ 2 నుండి జూన్ 13 వరకు వైభవంగా జరగనున్నాయి. జూన్ రెండవ తేదీ ఉదయం ప్రారంభమయ్యే ఈ పుష్కరాలు జూన్ 13తో ముగుస్తాయి.

?పుష్కరాల వెనుక ఉన్న పురాణ గాథ

?బృహత్ సంహిత, స్కాంద పురాణాల ప్రకారం... పుష్కరుడు అనే జలాది దేవత బ్రహ్మదేవుని గురించి ఘోర తపస్సు చేశాడు. బ్రహ్మ ప్రత్యక్షమై వరం కోరుకోమనగా, "నేను ఎల్లప్పుడూ పవిత్రమైన జలముతో నిండి ఉండాలి, నా వల్ల లోకాలకు మేలు జరగాలి" అని పుష్కరుడు కోరాడు.

?దానికి బ్రహ్మదేవుడు అనుగ్రహిస్తూ... "నువ్వు బృహస్పతి (గురుడు) తో కలిసి ఉండు. బృహస్పతి ఏ రాశిలో ప్రవేశిస్తే, ఆ రాశికి సంబంధించిన నదిలో మొదటి 12 రోజులు, ఆ తర్వాత సంవత్సరం అంతా అంతర్వాహినిగా నివసిస్తావు" అని వరమిచ్చాడు. అలా బృహస్పతి గ్రహ సంచారాన్ని బట్టి 12 నదులకు పుష్కరాలు వస్తాయి. ఈ ఏడాది బృహస్పతి కర్కాటక రాశిలో ప్రవేశిస్తుండటం వల్ల యమునా నదికి పుష్కరాలు వచ్చాయి.

?యమునా నది జన్మవృత్తాంతం - విశిష్టత

?హైందవ పురాణాల ప్రకారం యమునా నది సూర్యభగవానుని కుమార్తె మరియు యమధర్మరాజు సోదరి. అందుకే ఈమెను 'యమి' లేదా 'సూర్యతనయ' అని కూడా పిలుస్తారు. సూర్యుని భార్య అయిన సంజ్ఞాదేవి ఆయన వేడిని భరించలేక, తన రూపంలో ఉండే 'ఛాయాదేవి'ని సృష్టించి వెళ్ళిపోతుంది. ఆ ఛాయాదేవికి జన్మించిన సంతానమే యమునా దేవి.

?కృష్ణుని లీలలు: శ్రీకృష్ణుడు తన బాల్యాన్ని గడిపిన మధుర, బృందావన ప్రాంతాల గుండానే యమున ప్రవహిస్తుంది. కాళీయుడి విషం నుండి యమునా నదిని కృష్ణుడు రక్షించినట్లు పురాణాలు చెబుతున్నాయి.

మద్దిలేటి నరసింహస్వామి ఆలయానికి విరాళం

బేతంచెర్ల, ఉదయం న్యూస్:

బేతంచర్ల మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ శివారులో వెలసిన ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన మద్దిలేటి నరసింహస్వామి ఆలయానికి శనివారం నాడు ఆళ్లగడ్డ మండలంలోని బాచాపురం గ్రామానికి చెందిన జజ్జల మధుసూదన్ రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం 140000-00 రూపాయలు విరాళంగా ఆలయ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది వారికి కండవాలను అందజేశారు.

ప్రభుత్వ ఉపాధ్యాయులంతా టెట్ పాసవ్వాల్సిందే

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

ప్రభుత్వ ఉపాధ్యాయులంతా టెట్ రాసి నిర్ణీత సమయంలో అర్హత సాధించాల్సిందేనని సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. విద్యా హక్కు చట్టం అమల్లోకి రాకముందు నియమితులై, ఇంకా ఐదేళ్లకుపైగా సర్వీస్ ఉన్న టీచర్లు రెండేళ్లలోపు తప్పనిసరిగా టెట్ పాస్ కావాలని 2025 సెప్టెంబరు 1న తాను ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ వివిధ ఉపాధ్యాయ సంఘాలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టేసింది. అయితే టెట్ అర్హత సాధించడానికి వారికి ఇదివరకు ఇచ్చిన రెండేళ్ల గడువును మూడేళ్లకు పెంచింది. అంటే ఇదివరకు 2027 ఆగస్టు 31 వరకు విధించిన గడువును ఇప్పుడు 2028 ఆగస్టు 31కి పొడిగించింది. ఈ ఒక్క ఉపశమనం మినహా పాత తీర్పు అంతా యథావిధిగా అమలులో ఉంటుందని జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఇచ్చిన తీర్పులో పేర్కొంది.

రంపచోడవరం మండలం గోపారం గ్రామంలో సిసి రోడ్డు లేక అవస్థలు: బురదలోనే జనజీవనం

రంపచోడవరం మండలం .ఉదయం న్యూస్

రంపచోడవరం మండలం గోపవరం గ్రామంలో సిమెంట్ కాంక్రీట్ రోడ్డు లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మీరు పంపిన ఫోటోలో కనిపిస్తున్నట్టుగా, చిన్న వర్షానికే గ్రామ ప్రధాన దారి బురద కయ్యగా మారింది.

ప్రధాన సమస్యలు: రవాణా స్తంభన

రోడ్డంతా నీరు నిలిచి చెరువును తలపిస్తోంది. విద్యార్థులు బడికి, కూలీలు పనులకు వెళ్లాలంటే బురదలోనే నడవాలి. బైకులు, ఆటోలు దిగబడుతున్నాయి.

పారిశుధ్యం: నిలిచిన నీటిలో ప్లాస్టిక్ సీసాలు, చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమల బెడదతో డెంగ్యూ, మలేరియా వంటి రోగాలు వస్తాయని భయపడుతున్నారు.

అత్యవసర సేవలు: అంబులెన్స్ గ్రామంలోకి రాలేకపోతోందని, అనారోగ్యంతో ఉన్నవారిని డోలీలో మోసుకెళ్లాల్సి వస్తోందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామస్తుల ఆవేదన:"స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మా గ్రామానికి సరైన రోడ్డు లేదు. వర్షాకాలం 4 నెలలు నరకమే. పిల్లలు జారిపడి గాయపడుతున్నారు. అధికారులు వెంటనే సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మించాలి" అని గోపవరం గ్రామ మహిళలు డిమాండ్ చేశారు.

పరిశుభ్రమైన రాయచోటి నిర్మాణమే లక్ష్యం

రాయచోటి, మే 30:(ఉదయం ప్రతినిధి)

రాయచోటి పట్టణాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ శాఖ చేపడుతున్న "క్లీన్ స్వీప్" ప్రత్యేక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ప్రజలకు పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి ఎస్.ఎన్. కాలనీలోని సాయిబాబా వీధిలో నిర్వహిస్తున్న క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఆర్డీవో శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి తదితర అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాలువలు, డ్రైనేజీల శుభ్రపరిచే పనులను తనిఖీ చేసి, పారిశుద్ధ్య నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, తడి మరియు పొడి చెత్తను తప్పనిసరిగా వేర్వేరుగా సేకరించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు కూడా తమ ఇళ్లలోనే చెత్తను వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అందించాలని కోరారు. రోడ్లు, కాలువలు, ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం పూర్తిగా మానుకోవాలని ఆయన స్పష్టం చేశారు. పరిశుభ్రత పరిరక్షణలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని కార్మికులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని అధికారులను ఆదేశించారు. గత 40 రోజులుగా రాయచోటి పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, ఇప్పటివరకు 122 కిలోమీటర్ల డ్రైనేజీల్లో 95 కిలోమీటర్ల మేర పూడికతీత, శుభ్రపరిచే పనులు పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగవంతంగా పూర్తి చేసి వర్షాకాలానికి ముందే డ్రైనేజీ వ్యవస్థను సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్‌లు నిర్వహించాలని సూచించారు. ప్లాస్టిక్ వ్యర్థాల నియంత్రణ, పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాల్లో ఎన్‌సీసీ క్యాడెట్లు, స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, యువజన సంఘాలు, వాకర్స్ అసోసియేషన్లు తదితరులను భాగస్వాములను చేయాలని పేర్కొన్నారు. పరిశుభ్రమైన పరిసరాలు ప్రజల ఆరోగ్యానికి అత్యంత అవసరమని కలెక్టర్ అన్నారు. "పరిశుభ్రమైన రాయచోటి -- ఆరోగ్యకరమైన రాయచోటి" నిర్మాణం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తను నిర్లక్ష్యంగా వేస్తున్న షాపులు, హోటళ్లు, గృహ యజమానులకు ముందుగా అవగాహన కల్పించి హెచ్చరికలు జారీ చేస్తామని తెలిపారు. అయినప్పటికీ మార్పు రాకపోతే సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జరిమానాలు విధించడం లేదా అవసరమైతే దుకాణాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అమలులో జిల్లా కలెక్టర్లకు ప్రత్యేక అధికారాలు ఉన్నాయని పేర్కొన్న ఆయన, ప్రతి పౌరుడు పరిశుభ్రత ఉద్యమంలో భాగస్వామి కావాలని కోరారు. ప్రజల సహకారంతో రాయచోటిని ఆదర్శ పరిశుభ్ర పట్టణంగా తీర్చిదిద్దవచ్చని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జిల్లాలో వివిధ ఇంజనీరింగ్ శాఖల పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువుల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మదనపల్లి కలెక్టరేట్‌లోని కోర్టు హాలులో ఇంజనీరింగ్ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయా శాఖల పనుల పురోగతి, పెండింగ్ అంశాలు, ఎదురవుతున్న సమస్యలపై అధికారులతో సమగ్రంగా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో సాగునీరు, తాగునీరు, రహదారులు, విద్యుత్, సంక్షేమ భవనాల నిర్మాణం వంటి మౌలిక వసతుల అభివృద్ధిలో ఇంజనీరింగ్ శాఖల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు వేగంగా పూర్తై ప్రజలకు త్వరగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. ఇరిగేషన్ శాఖ పరిధిలో హెచ్ఎన్ఎస్ఎస్ ఫేజ్-2లో నీవా బ్రాంచ్ కాలువ ఆధునీకరణ పనుల పురోగతిని సమీక్షించారు. కాలువ ఆధునీకరణ, బ్యాలెన్స్ పనులు, నిర్మాణాలు, కాలువ లైనింగ్ తదితర అంశాలపై అధికారులు వివరించారు. భూసేకరణ, సాంకేతిక అనుమతులు, టెండర్ ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జలధార -- జలహారతి కార్యక్రమం కింద ఫీడర్ ఛానల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలో గ్రామీణ తాగునీటి సరఫరా, పైప్‌లైన్ నెట్‌వర్క్, సమ్మర్ కంటింజెన్సీ పనుల పురోగతిని సమీక్షించారు. వేసవికాలంలో ఎక్కడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, అవసరమైనచోట ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని సూచించారు. జల్ జీవన్ మిషన్, అమృత్ 2.0 పథకాల కింద చేపట్టిన వాటర్ సప్లై అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మదనపల్లి, పుంగనూరు, బి.కొత్తకోట తదితర పట్టణాల్లో అమృత్ 2.0 కింద చేపట్టిన నీటి సరఫరా, పంపింగ్ మెయిన్‌లు, ఓహెచ్ఎస్ఆర్‌లు, పంప్ హౌస్‌లు, పంపిణీ నెట్‌వర్క్ పనుల పురోగతిని అధికారులు వివరించారు. మదనపల్లిలో చిప్పిలి వాటర్ సప్లై స్కీమ్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ కింద మున్సిపాలిటీల్లో నిర్మిస్తున్న మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ (ఎంఆర్ఎఫ్) ప్లాంట్ల పురోగతిని కూడా సమీక్షించారు. ఘన వ్యర్థాల నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేసి పట్టణాల్లో పరిశుభ్రతను మెరుగుపరచాలని సూచించారు. ఏపీఈడబ్ల్యూఐడీసీ పరిధిలో సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్లు, పాఠశాల భవనాలు, గర్ల్స్ హాస్టళ్లు, సైనిక్ స్కూల్, మైనారిటీ వెల్ఫేర్, పాలిటెక్నిక్ హాస్టళ్లు తదితర నిర్మాణ పనుల పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. పూర్తికాని పనులను త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. బిల్లుల పెండెన్సీ, స్థల సమస్యలు, కాంట్రాక్టు అంశాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. ఏపీఎస్పీడీసీఎల్ మరియు ట్రాన్స్‌కో పరిధిలో విద్యుత్ సరఫరా, వ్యవసాయ కనెక్షన్లు, సోలార్ ప్రాజెక్టులు, మౌలిక సదుపాయాల బలోపేతం అంశాలపై సమీక్షించారు. ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంతో పాటు, రైతులకు ఎటువంటి అంతరాయం లేకుండా విద్యుత్ అందించాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... అభివృద్ధి పనుల విషయంలో నిర్లక్ష్యం సహించబోమని స్పష్టం చేశారు. ప్రతి శాఖ పనులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, అవసరమైతే ఉన్నతస్థాయికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వర్షాకాలానికి ముందే రహదారులు, భవనాలు, తాగునీటి, డ్రైనేజీ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ ఇంజనీరింగ్ శాఖల జిల్లా అధికారులు, ఇంజనీర్లు, సిబ్బంది పాల్గొన్నారు. రాయచోటి లోని పలు ప్రాంతాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం: పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం

కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్

కమిషనరేట్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధి నిర్వహణ చేపట్టాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు. కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్ల పనితీరు, డిజిటల్ రికార్డుల నిర్వహణ మరియు క్షేత్రస్థాయి భద్రతా చర్యలపై శనివారం ఆయన ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు.

?ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ జారీ చేసిన ముఖ్యమైన ఆదేశాలు:

?నేపాలి మరియు ఇతర రాష్ట్రాల కార్మికుల గుర్తింపు వివరాల నమోదు తప్పనిసరి.

కరీంనగర్ పరిధిలో దాదాపు 1000 మంది వరకు నేపాలీలు వివిధ రంగాలలో పనిచేస్తున్నారని, ప్రస్తుతం వారిలో కేవలం 169 మంది వివరాలు మాత్రమే నమోదయ్యాయని సిపి తెలిపారు. ఇతర రాష్ట్రాలు మరియు దేశాల నుండి ఇక్కడికి వచ్చి కూలీలుగా, కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి ఒక్కరి పూర్తి వివరాలను, వారి అధికారిక గుర్తింపు కార్డుల తో సహా సంబంధిత పోలీస్ స్టేషన్లలో రికార్డు చేయాలని ఆదేశించారు. యజమానులు సైతం తమ వద్ద పనిచేసే వలస కార్మికుల వివరాలను పోలీసులకు అందించాలని సూచించారు.

?సీసీటీఎన్ఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు డేటా అప్‌లోడ్: భవిష్యత్తులో కేసుల పరిశోధన, ట్రాకింగ్ మరియు రికార్డుల పరిశీలన అంతా పూర్తిగా సీసీటీఎన్ఎస్ పైనే ఆధారపడి ఉంటుందని సిపి స్పష్టం చేశారు. అందువల్ల, పోలీస్ స్టేషన్ లో నమోదయ్యే ప్రతి కేసు యొక్క పూర్తి వివరాలను నిర్ణీత గడువులోగా ఎలాంటి ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, ఇందులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించేది లేదని హెచ్చరించారు.

?రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై కఠిన నిఘా: సమాజంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అసాంఘిక శక్తులు, రౌడీ షీటర్లు మరియు హిస్టరీ షీటర్ల కదలికలపై స్థానిక పోలీసులు 24 గంటలూ నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. పాత నేరస్థుల ప్రవర్తనను నిశితంగా గమనిస్తూ, నగరంలో ప్రశాంత వాతావరణానికి భంగం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

మాల్ఖానాల సమర్థవంతమైన నిర్వహణ: పోలీస్ స్టేషన్లలోని మాల్ఖానా కేసులకు సంబంధించిన స్వాధీనపరుచుకున్న సొత్తు వస్తువుల గది నిర్వహణ అత్యంత పారదర్శకంగా, క్రమపద్ధతిలో ఉండాలని సిపి స్పష్టం చేశారు. మాల్ఖానాలోని ప్రతి వస్తువు రికార్డులలో స్పష్టంగా నమోదు కావాలని, వాటి భద్రత విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.

?ఈ సమీక్షా సమావేశంలో కమిషనరేట్ పరిధిలోని ఏసీపీ సిసిఆర్బీ శ్రీనివాస్ జి, ఇన్స్పెక్టర్ సరిలాల్, కమ్యూనికేషన్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అడవి పంది దాడిలో మహిళకు గాయాలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

బ్రహ్మం గారి మఠం మండలం మూడుమాల గ్రామా పంచాయతీ కేశవాపురం గ్రామం ఫీడర్ ఛానల్ పని యందు వర్క్ ఐడి నెంబర్ నెంబర్ 5778 , 5217 పాపులమ్మ జాబ్ కార్డు నెంబర్ 30130, 30169కళావతిని అడవి పంది పని ప్రదేశంలో దాడి చేసింది చికిత్స నిమిత్తము ప్రభుత్వ హాస్పిటల్ కు పంపడం జరిగింది . విషయం తెలుసుకున్న ఉపాధి హామీ పథకం ఏపీవో హుటాహుటన వెళ్లి అడవి పంది దాడిలో గాయాల పాలైన మహిళను పరామర్శించడంతోపాటు ఆమెకు మెరుగైన వైద్య సేవలు అందజేయాలని సంబంధిత వైద్యులను విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం పంది దాడిలో గాయపడిన మహిళ కోరుకుంటున్నట్లు తెలుస్తోంది.

రాష్ట్ర అవతరణ దినోత్సవాలను ఘనంగా నిర్వహించాలని

జిల్లా కలెక్టర్ కె.హేమావతి అధికారులను ఆదేశించారు

సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్

జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో జూన్ రెండవ తేదీ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల నిర్వహణపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించడం జరుగుతుందని ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శాఖల వారీగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఆర్డీవో సిద్దిపేట మొత్తం కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. స్టేజ్ డెకరేషన్, గ్రౌండ్ ముస్తాబు రాష్ట్ర అవతరణ ఉత్సవాలను ప్రతిబింబించేలా రూపొందించాలని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ,గృహ నిర్మాణం, వ్యవసాయం, హార్టికల్చర్, పౌరసరఫరాలు, సోలార్ పవర్, జనగణన 2027, ప్రత్యేక ఓటర్ నమోదు, మరియు ఇతర అన్ని శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేసి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని వివరించేలా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమం ముఖ్య అతిథి ప్రసంగ ప్రతులను సిద్ధం చేయాలని, పబ్లిక్ ఆ డ్రెస్సింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని చూడాలని, ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు త్రాగునీరు, సీటింగ్ ప్రాబ్లం లేకుండా చూడాలని, ఎండలు అధికంగా ఉన్నందున అవసరమైన మందులతో మెడికల్ సిబ్బంది సిద్ధంగా ఉండాలని, మున్సిపల్ కమిషనర్ సిద్దిపేట గ్రౌండ్ ను శుభ్రం చేయించాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఈ కార్యక్రమానికి ముందస్తుగా అతిథులకు ఆహ్వానం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ సుభాష్ చంద్రబోస్, డిఆర్ఓ నాగరాజమ్మ, సిద్దిపేట ఆర్డిఓ సదానందం, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారుల తదితరులు పాల్గొన్నారు.

జాతీయ రహదారిపై ప్రమాద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి

మైదుకూరు కడప జాతీయ రహదారిపై ప్రమాద సూచిక బోర్డులను,బ్రేక్ కట్టలను భారీకేడ్లను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు దుగ్గిరెడ్డి రాజశేఖర్ రెడ్డి జాతీయ రహదారి అధికారులను కోరారు. శనివారం వారు ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో పర్యటించారు, అనంతరం వారు పత్రిక విలేకరులతో మాట్లాడుతూ మైదుకూరు-- కడప జాతీయ రహదారి పై మోడల్ స్కూల్,కాజీపేట కాజీపేట ప్రారంభం చివర, అయ్యప్ప స్వామి గుడి,బిరం శ్రీధర్ రెడ్డి స్కూల్,పెట్రోల్ బంక్, కొత్తపేట మొదలైన ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని విద్యార్థులు వాహనదారులు ఈ ప్రాంతాల్లో పెద్ద సంఖ్యలో తిరుగుతుంటారని వాహనదారులు అతివేగంతో వస్తుంటారని పై ప్రాంతాలో చాలా చోట్ల ప్రమాదాలు జరిగి మరణించారని ఇటువంటి పాంతాలను గుర్తించి భారీకేట్లు ప్రమాద సూచిక బోర్డులు, రోడ్డు బ్రేక్ కట్టర్లు ఏర్పాటు చేసి ప్రమాదలను నివారించాలని వారు కోరారు. ఈ పర్యటనలో సిపిఎం పార్టీ నాయకులు అభినయ్, లడ్డు, గురయ్యా, రమణయ్య పాల్గొన్నారు

మఠంలో కలియతిరిగిన మఠాధిపతి వెంకటాద్రి స్వామి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం మఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వీర ధర్మజ వెంకటాద్రి స్వాములవారు అన్నదాన సత్రం నందు వంట మాస్టర్ను వంటలు ఎలా చేస్తున్నారు అడిగి తెలుసుకున్నారు. తర్వాత రామాలయం దగ్గర అన్నదానం సత్రం వద్దకు దారితో కూడిన ఆర్చి నిర్మాణం. అలాగే వికలాంగులు దర్శనానికి వెళ్ళుటకు వారికి గుడి లోపలికి దారి ఏర్పాటు చేయుటకు పర్యవేక్షణ చేసినారు. స్వాములవారితో దత్తాత్రేయ స్వామి, వారు పిపిఎన్ ప్రసాదు, ఆర్చి డోనరు సోమిరెడ్డి పల్లె సుబ్బారెడ్డి గారు మఠం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

గుర్తింపు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి.

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి.

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

జిల్లావ్యాప్తంగా ప్రభుత్వ ఎలాంటి అనుమతులు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని శనివారం కడప ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు జాల సుమంత్, వీరపోగు రవి అన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....కడప జిల్లా వ్యాప్తంగా చదువు అనే పేరుతో గుర్తింపు లేని విద్యాసంస్థలు నడుపుతున్న యాజమాన్యాలు చాలా ఉన్నాయి. అలాగే ప్రభుత్వ అనుమతులు తీసుకోకుండా చదువుతో వ్యాపారం చేస్తున్న విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని వారన్నారు. జిల్లావ్యాప్తంగా పుట్టగొడుగులు లాగా ప్రైవేట్ మరియు కార్పొరేట్ పాఠశాలలు మరియు కళాశాలలు, కోచింగ్ సెంటర్లు ముందస్తు అడ్మిషన్ల పేరుతో వేల,లక్షలు తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారులు ఏమాత్రం చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలు వస్తున్నాయని కేవలం అధికారులను మభ్యపెట్టే విధంగా యాజమాన్యాలు చేస్తున్నాయని వారు అన్నారు. ఇప్పటికైనా గుర్తింపు లేని విద్యాసంస్థలను వెంటనే సీజ్ చేయాలని లేని పక్షంలో రాబోవు రోజుల్లో ఎస్ఎఫ్ఐ కడప జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వాటిని అడ్డుకొని రాజీలేని పోరాటాలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర నాయకులు నిత్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం.

నక్కల దిన్నె వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు

కడప బ్యూరో (మైదుకూరు) ఉదయం ప్రతినిధి

చాపాడు మండలంలోని నక్కలదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం మధ్యాహ్నం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సదస్సు ను వైద్యాధికారి డాక్టర్ పి.ఓబులేసు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి. ఓబులేసు, నక్కలదిన్నె ఆరోగ్య కేంద్రం పరిధిలో ని ఏడు విలేజ్ హెల్త్ క్లినిక్స్ లలోనియం ఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, సూపర్ వైజర్స్ లతో మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది మీ మీ గ్రామాలలో ర్యాలీలు, అవగాహన సదస్సు లు, పొగాకు వల్ల కలిగే క్యాన్సర్, గుండే జబ్బుల గురించి ప్రజలకు తెలియజేయాలని డాక్టర్ ఓబులేసు తెలియజేశారు.

ఉచిత ఆరోగ్య పరీక్షలు, సోషల్ మీడియా, గోడ పత్రికల ద్వారా, పొగాకు మానడం వల్ల కలిగే ప్రయోజనాలు ప్రజలకు తెలపాలన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం ప్రతి సంవత్సరం మే నెల 31 వ తేదీన జరుపుకుంటారని తెలిపారు. 2026 వ సంవత్సరంలో " ఆకర్షణలోని అసలు రూపాన్ని బయట పెట్టడం - నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం" అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలియజేశారు..ప్రపంచ ఆరోగ్య సంస్థ, సభ్య దేశాలు, పొగాకు మహమ్మారి, దాని వల్ల కలిగే, నివారించదగిన మరణాలు, వ్యాధులపై ప్రపంచ దృష్టిని ఆకర్షించడానికి 1987 వ సంవత్సరంలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని ఏర్పాటు చేశారని డాక్టర్ ఓబులేసు తెలియజేశారు. అనంతరం ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య మాట్లాడుతూ ఈరోజు ఒక సంకల్పం పొగాకుకి వీడ్కోలు, సిగరెట్ మిమ్మల్ని కాల్సక ముందే, మీరే సిగరెట్ ను కాల్సడం మానేయండి అని, సిగరెట్ తాగితే జీవితం మసక బారుతుందని ఆరోగ్యమే అసలైన సంపద అని రాఘవయ్య అన్నారు. మన నక్కల దిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ప్రదేశాన్ని పొగాకు రహిత సమాజం కోసం మన అందరం కలిసి ముందడుగు వేయాలన్నారు, పొగాకు నియంత్రణే ఆరోగ్య భారతానికి పునాది వేయాలన్నారు." ఈ సిగరెట్ మాయ - మృత్యువుకి ఛాయ" అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి యం.రాఘవయ్య, సూపర్ వైజర్స్ ప్రసాద్, భవానీ, యం ఎల్ హెచ్ పి లు, ఎ ఎన్ యం లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

డిసిసిబి చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డికి తెలుగుదేశం పార్టీ అధిష్టానం కీలక బాధ్యతలు

బద్వేలు ఉదయం ప్రతినిధి

మొన్నటికి మొన్న బద్వేలు నియోజకవర్గంలో మహానాడు బాధ్యతలు ఇప్పుడు తాజాగా నియోజకవర్గంలో బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించే అధికారాన్ని డిసిసిబి చైర్మన్ సూర్య నారాయణ రెడ్డికి అప్పగిస్తూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం తాజాగా ఆదేశాలు జారీ చేసింది ఇది దేనికి సంకేతికము అనేది ఎవరికి అంతు చిక్కడం లేదు రాజకీయ విశ్లేషకులు సైతం ఇప్పుడు తలలు బాదుకుంటున్నారు,

బద్వేలు నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ తరపున బూత్ లెవెల్ ఏజెంట్స్ నియమించే అధికారాన్ని మంచూరు సూర్య నారాయణ రెడ్డికి అప్పచెపుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుని ఒక లేఖ విడుదల చేసింది. ఈ లేఖ లో ఆంధ్రప్రదేశ్ చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, వైస్సార్ కడప జిల్లా ఎలక్షన్ ఆఫీసర్ బద్వేలు నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ లను ప్రస్థావిస్తూ అధికారిక లేఖ ను ఇచ్చారు. ఈ సందర్భంగా మంచూరు సూర్య నారాయణ రెడ్డి మాట్లాడుతూ బద్వేలు నియోజకవర్గం లోని అన్ని బూతులల్లో వున్న తెలుగుదేశం పార్టీ నాయకులను, కార్యకర్తలను త్వరలో సంప్రదించి వారితో చర్చించి కార్యకర్తల అభిప్రాయం మేరకు అందుకు తగిన కార్యకర్తలను బూత్ లెవెల్ ఏజెంట్స్ గా నియమించడం జరుగుతుంది అని తెలియజేసారు. త్వరలో బద్వేలు నియోజకవర్గంలో ఉన్న ప్రతి పంచాయతీ, మున్సిపాలిటీ లో వున్న ప్రతి వార్డు కార్యకర్తల తో సమావేశమై కార్యకర్తల ఆభీష్టం మేరకే నిర్ణయం తీసుకోబడుతుందని తెలియజేసారు. బద్వేలు నియోజకవర్గం లో వున్న ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా తన అభిప్రాయాన్ని తెలిచేయాలని, పార్టీ పఠిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి కోరారు

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం

సమాజానికి దిశానిర్దేశం చేసే టార్చిలైట్‌లా వార్తలు ఉండాలి..!!

కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా గ్రామీణ విలేకరులకు రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభం

బద్వేలు ఉదయంప్రతినిధి

మీడియా అందించే ప్రతి వార్త సమాజానికి వెలుగు చూపే టార్చిలైట్‌లా ఉండాలని, ప్రజలను ఆలోచింపజేస్తూ సామాజిక మార్పుకు వారధిగా నిలవాలని కడప జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి జిల్లా గ్రామీణ విలేకరులకు సూచించారు. శనివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో వైఎస్సార్ కడప జిల్లా గ్రామీణ విలేకరులకు నిర్వహిస్తున్న రెండు రోజుల పునశ్చరణ శిక్షణా తరగతుల ప్రారంభ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీఆర్ మీడియా అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేశ్ కుమార్ అధ్యక్షత వహించగా, శిక్షకులుగా సీనియర్ పాత్రికేయులు, రచయిత ఉమామహేశ్వరరావు, ఎపియుడబ్ల్యుజె జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర నాయకులు రామసుబ్బారెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఎడి పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... వేగంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా మీడియా ప్రతినిధులు తమ నైపుణ్యాలను నిరంతరం మెరుగుపరుచుకోవాలన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారత్ నాల్గవ అతిపెద్ద ఆర్థిక శక్తిగా ఎదగడం, త్వరలోనే మూడో స్థానానికి చేరుకునే దిశగా పయనించడం దేశ ప్రజలందరికీ గర్వకారణమన్నారు. దేశ అభివృద్ధిలో మీడియా పాత్ర అత్యంత కీలకమైన పాత్ర పోషించే స్థాయిలోకి ఎదగాలని సూచించారు. ప్రస్తుతం మీడియా ద్వారా అందుతున్న సమాచారం సమాజానికి, ప్రభుత్వ పరిపాలనకు పరిమిత స్థాయిలో మాత్రమే ఉపయోగపడుతోందని, భవిష్యత్తులో వార్తలు ప్రజల జీవితాలను ప్రభావితం చేసే విధంగా, కనీసం 70 శాతం మేర ఉపయోగకరంగా ఉండేలా విలేకరులు తమ ఆలోచనా విధానాన్ని, విశ్లేషణాత్మక దృష్టిని విస్తరించుకోవాలని సూచించారు. "వార్త అనేది కేవలం సంఘటన వివరణ మాత్రమే కాదు; అది సమాజానికి దిశానిర్దేశం చేసే శక్తి. ప్రజల్లో చైతన్యం పెంచుతూ, సమస్యలపై చర్చకు దారి తీస్తూ, పరిష్కార మార్గాలను సూచించగలగాలి" అని ఆయన సూచించారు. ఇరవై ఏళ్ల క్రితం సమాజంలో, పరిపాలనలో కనిపించిన ప్రశ్నించే తత్వం ప్రజాస్వామ్యానికి బలమని, ఆ విలువలను తిరిగి బలోపేతం చేసే దిశగా మీడియా కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలను లోతుగా అధ్యయనం చేసి, నిర్మాణాత్మక చర్చకు దోహదపడే కథనాలను అందించాల్సిన బాధ్యత మీడియాపై ఉందన్నారు. పాత్రికేయులకు భావ ప్రకటన స్వేచ్ఛ ఉన్నప్పటికీ వ్యక్తులు, సమాజం లేదా ప్రభుత్వ వ్యవస్థల ప్రతిష్ఠకు భంగం కలిగించేలా బాధ్యతారహితంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. స్వేచ్ఛతో పాటు బాధ్యత కూడా సమానంగా ఉండాలని, ప్రతి జర్నలిస్టు వృత్తి నైతిక విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని పిలుపునిచ్చారు. డిజిటల్ యుగంలో కంటెంట్ క్రియేషన్‌కు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడిందని, విలేకరులు కేవలం వార్తల సేకరణకే పరిమితం కాకుండా విశ్లేషణాత్మక, సమాచార ప్రధాన, ప్రజోపయోగ కంటెంట్ రూపొందించడంపై దృష్టి సారించాలని సూచించారు. కృత్రిమ మేధస్సు, డిజిటల్ మీడియా, ఆధునిక సమాచార సాంకేతికతలపై అవగాహన పెంపొందించుకుని మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు.

కరాలపాడు లో పోలీసులు కార్డెన్ సెర్చ్ మాదకద్రవ్యాలు వద్దు - జీవితమే ముద్దు

డి.ఎస్.పి మహేశ్వరరావు, సి ఐ లు వెంకట్రావు, రాజేష్

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 30 :

పిడుగురాళ్ల మండలం కరాలపాడు గ్రామంలో పోలీసులు గంజాయి నిర్మూలన పై యువతకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురజాల డిఎస్పి మహేశ్వరరావు, పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు, దాచేపల్లి సిఐ రాజేష్ మాట్లాడుతూ, రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ రహిత సమాజాన్ని సాధించేందుకు ప్రభుత్వం, పోలీస్, ఎక్సైజ్ శాఖలు కఠినమైన చర్యలను అమలు చేస్తున్నాయి అన్నారు. గంజాయి సాగును అణిచివేయటానికి "ఈగల్" అనే వ్యవస్థను ఏర్పాటు చేశామని చెప్పారు. మాదకద్రవ్యాలు మన రాష్ట్రంలో వాడకం ఎక్కువ అయిందన్నారు. మాదకద్రవ్యాలు పిల్లల జీవితాలను బలి తీసుకుంటుంది అన్నారు. మన ప్రభుత్వం ప్రత్యేకంగా "ఈగల్" టీం ను ఒకటి ఏర్పాటు చేసింది అన్నారు. ఈ టీం ద్వారా గంజాయిని రాష్ట్రంలో నిర్మూలించే దిశగా కొన్ని కార్యక్రమాలు చేస్తున్నాయి అన్నారు. ఈ సందర్భంగా పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు గ్రామస్తులతో మాట్లాడుతూ, అందరూ మీ కుడి చేతిని ముందుకు చాపి మాదకద్రవ్యాలు వద్దు – జీవితమే ముద్దు అంటూ ప్రతిజ్ఞ చేయించారు. అదేవిధంగా నినాదాలు చేశారు. అనంతరం ప్రజలతో మాదకద్రవ్యాల నిర్మూలన ప్రమాణం చేయించారు. మనదేశంలో ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలు దుర్వినియోగం జరుగుతుందని, ఇది ఆందోళన కలిగించే విషయమని మేము గ్రహించాము అని పోలీస్ అధికారులు అన్నారు. మాదకద్రవ్యాల వినియోగాన్ని అరి కట్టేందుకు సహకరిస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాం అని అన్నారు. మేము ఎటువంటి ప్రయోజనం కోసం ఏ విధంగానూ, హానికరమైన చట్ట విరుద్ధమైన మందులను వినియోగించబోమని హామీ ఇస్తున్నాము అని అన్నారు. ప్రతి వ్యక్తిని ముఖ్యంగా యువతను ప్రోత్సహించటం ద్వారా, మాదకద్రవ్యాల దుర్వినియోగం. దుష్ప్రభావాల గురించి, అవగాహన కల్పిస్తాము, తద్వారా భారతదేశం లోనీ యువత మాదకద్రవ్యాల రహితంగా జీవించగలరు అని అన్నారు. సమాజంలో సృజనాత్మకత మరియు ముఖ్యమైన సభ్యులుగా మారవచ్చు అన్నారు. డ్రగ్స్ కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతానని నేడు ప్రతిజ్ఞ చేస్తున్నాం అని గ్రామస్తుల చేత ప్రతిజ్ఞ చేయించారు.

ఈ కార్యక్రమంలో డిఎస్పి మహేశ్వరరావు, పిడుగురాళ్ల సిఐ వెంకట్రావు, దాచేపల్లి సిఐ రాజేష్, పిడుగురాళ్ల ఎస్ ఐ మోహన్, యస్ ఐ శివ నాగరాజు, ఏ ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

అధికారుల అండతోనే చెరువు కబ్జా!..

కోరుకొండ మండలం నిడిగట్లలో యథేచ్ఛగా అక్రమ తవ్వకాలు

కోరుకొండ మండలం .ఉదయం న్యూస్

తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నిడిగిట్ల గ్రామంలో చెరువును అక్రమంగా తవ్వేస్తున్నారు. అధికారుల అండదండలతోనే ఈ తవ్వకాలు యథేచ్ఛగా సాగుతున్నాయని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు.

పట్టపగలే దోపిడీ

గ్రామ శివారులో ఉన్న ప్రభుత్వ చెరువును కొందరు వ్యక్తులు జేసీబీలతో తవ్వేసి మట్టిని తరలిస్తున్నారు. రోజూ పదుల సంఖ్యలో లారీతో మట్టిని బయటి ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. "పట్టపగలే తవ్వకాలు జరుగుతున్నా రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు కళ్లు మూసుకున్నారు" అని స్థానికులు మండిపడుతున్నారు.

మామూళ్లు' మత్తులో అధికారులు?

"అధికారులకు మామూళ్లు ముట్టకపోతే ఇంత బహిరంగంగా తవ్వకాలు జరుగుతాయా?" అని గ్రామంలో చర్చ జరుగుతోంది. కంప్లైంట్ చేసినా చర్యలు లేవని, పైగా ఫిర్యాదు చేసిన వారినే బెదిరిస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

భవిష్యత్తుకు గండి

చెరువును ఇష్టారాజ్యంగా తవ్వేయడంతో నీటి నిల్వ సామర్థ్యం దెబ్బతింటోంది. భూగర్భ జలాలు అడుగంటిపోయి వేసవిలో తాగునీటి కటకట ఏర్పడే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పశువులకు, సాగుకు నీరందక తీవ్ర ఇబ్బందులు తప్పవని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రజల డిమాండ్

1. నిడిగట్ల చెరువులో అక్రమ తవ్వకాలను వెంటనే నిలిపివేయాలి. 2. తవ్వకాలకు సహకరిస్తున్న అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి. 3. అక్రమార్కులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి మట్టిని సీజ్ చేయాలి. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి నిడిగిట్ల చెరువును కాపాడాలని, లేకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

సారు రెండు ఫోటోలు వచ్చిలాగా చూడండి న్యూస్

పాత్రికేయుల సమస్యల పై జాప్ ఆధ్వర్యంలో మీడియా అకాడమీ చైర్మన్ కు వినతి

పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు, పెన్షన్ అంశాలను పరిశీలిస్తాం

సి ఆర్ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ హామీ

కడప బ్యూరో ఉదయం ప్రతినిధి

రాష్ట్ర సి.ఆర్. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీ ఆలపాటి సురేశ్ కుమార్ గారిని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జాప్) జిల్లా నాయకులు కడప ఆర్ ఉ బి గెస్ట్ హౌస్ లో శుక్రవారం జాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ ఆర్ వి సూర్యనారాయణ రెడ్డి కడప జిల్లా అధ్యక్షులు మాదాల వెంకటేశ్వర్లు , ఉపాధ్యక్షులు, సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి పాత్రికేయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ప్రతిసారి ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ప్రభుత్వాలు హామీలు ఇవ్వడం, ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరించడం అనంతరం ఆ ప్రక్రియను మధ్యలోనే నిలిపివేయడం వల్ల పాత్రికేయులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని వివరించారు. స్టేట్ పాలసీ పేరుతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతోందని, దీనికి చరమగీతం పాడి వెంటనే ప్రక్రియను పునఃప్రారంభించాలని కోరారు.

పాత్రికేయ వృత్తిలో దీర్ఘకాలంగా కొనసాగుతున్నప్పటికీ ఇప్పటివరకు ఇంటి స్థలం పొందని జర్నలిస్టులకు నిబంధనల పేరుతో ఇబ్బందులు కలిగించకుండా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, గృహ నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆర్థిక భద్రత కోసం జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని అమలు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని కోరారు. జాప్ స్టేట్ జనరల్ సెక్రటరీ కడప జిల్లా అధ్యక్షులు తోపాటు ఉపాధ్యక్షులు భరత్ కుమార్ రెడ్డి, నాగేష్ నాయుడు, రామాంజనేయులు, రామ ప్రతాప్ రెడ్డి తదితరులు కలిసి తెలియజేయడం జరిగింది. జర్నలిస్టుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సాధ్యమైనంత త్వరగా పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన జాప్ నాయకులకు హామీ ఇవ్వడం జరిగింది.

హైదరాబాద్‌లో మహిళను వేధించిన యువకులకు షాక్

అబిడ్స్ పోలీసుల స్పీడ్ యాక్షన్‌తో 48 గంటల్లోనే జైలు శిక్ష.?

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

నిజాం కాలేజ్ దగ్గర డ్రంకెన్ కండిషన్‌లో మహిళను వేధించిన ఐదుగురు అరెస్ట్
కోర్టు ఒక్కొక్కరికి 7 రోజుల జైలు శిక్ష విధించింది.
మహిళల భద్రతపై కఠినంగా వ్యవహరిస్తామన్న హైదరాబాద్ పోలీసులు శిక్ష పడిన నిందితుల వివరాలు:
అందరూ కేటరింగ్ కార్మికులు, నేపాల్ దేశస్థులు, ప్రస్తుతం నివాసం: కింగ్ కోఠి, హైదరాబాద్, సునీల్,ఉమేష్,లక్ష్మణ్,పురుషోత్త రామ్
మహిళను వేధించిన కేసులో ఈ ఐదుగురికి కోర్టు 7 రోజుల జైలు శిక్ష విధించింది.

పెళ్లికి ముందు"ట్రాఫిక్ క్యారెక్టర్" సర్టిఫికేట్: కూతురు భవిష్యత్తు కోసం తండ్రి వినూత్న ఆలోచన!

కాకినాడ, ఉదయం న్యూస్

పెళ్లి అంటే కేవలం ఆస్తులు, ఉద్యోగాలు, కుటుంబ నేపథ్యం చూసే కాలం మాత్రమే కాదు,వ్యక్తిత్వం, బాధ్యత, సమాజం పట్ల ప్రవర్తన కూడా ముఖ్యమని కాకినాడలో జరిగిన ఓ ఘటన మరోసారి గుర్తు చేసింది.
తన కూతురికి కాబోయే అల్లుడు నిజంగా బాధ్యతాయుతమైన వ్యక్తేనా,రోడ్డు నిబంధనలు పాటిస్తాడా,మద్యం సేవించి వాహనం నడిపే అలవాటు ఉందా? అనే విషయాలు తెలుసుకోవాలని ఓ తండ్రి వినూత్నంగా ఆలోచించారు. యువకుడి ఆధార్ వివరాలు, ఫోన్ నంబర్, కారు-బైక్ నంబర్లతో ట్రాఫిక్ పోలీసులను సంప్రదించి పూర్తి సమాచారం తీసుకున్నారు.
డ్రంక్ అండ్ డ్రైవ్,ర్యాష్ డ్రైవింగ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లంఘనలపై పరిశీలించిన అధికారులు..అతడిపై ఎలాంటి కేసులు లేదా పెండింగ్ చలానాలు లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆ తండ్రి తీసుకున్న జాగ్రత్తను ట్రాఫిక్ సీఐ ప్రత్యేకంగా అభినందించారు.
సమాజానికి ఒక సందేశం:
ఇప్పటి యువతలో రోడ్డు భద్రతపై అవగాహన చాలా అవసరం. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం కేవలం జరిమానాలు తప్పించుకోవడానికే కాదు, కుటుంబ భద్రత, ప్రాణాల రక్షణ కోసం కూడా ఎంతో ముఖ్యం. పెళ్లి సంబంధాల్లో వ్యక్తి ప్రవర్తన, బాధ్యతాయుత జీవనశైలి కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందనే చర్చకు ఈ ఘటన దారి తీసింది.

ఎస్ఐ ఆర్ పైన అందరు అవగాహన పెంచుకోవడం సంతోషం: సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్

ఎస్ఐఆర్ పైన అందరు అవగహన పెంచుకోవడం సంతోషం
ఎస్ఐఆర్ వల్ల సామాన్యులు, పేదలకు, కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు రాబోతున్నాయో నాయకులు గుర్తించడం మంచి పరిణామం. ఎస్ఐఆర్ లంబాడీలు,ఆదివాసీలు, వలస కార్మికులకు పెద్ద సమస్య కావొచ్చు. కొన్ని నియోజకవర్గాల్లో చాలా మంది వలస పోయారు
మహిళలకు కూడా ఎస్ఐఆర్ వల్ల సమస్యలు ఎదురుకావొచ్చు.
ఎస్ఐఆర్ వల్ల దళితులు, మైనార్టీలు, మహిళల ఓట్లు పోయే అవకాశం ఉంది
ఎస్ఐఆర్ వల్ల తలెత్తే సమస్యలకు పరిష్కారంపైన సంపూర్ణ అవగాహన పెంచుకోవాలి.
బూత్ ఎన్ రోలర్ సాయంతో గతంలో 90 రోజుల్లో 45 లక్షల డిజిటల్ మెంబర్ షిప్ చేయించాం
ఎక్కువ సభ్యత్వం నమోదు చేయించిన వారికి రాహుల్ గాంధీ తో సన్మానం చేయించాం.
గతంలో కాంగ్రెస్ సభ్యత్వంలో కీలక పాత్ర పోషించిన ఎన్ రోలర్స్ ను ఎస్ఐఆర్ విషయంలో పరిగణనలోకి తీసుకోవాలి
డిజిటట్ మెంబర్ షిప్ కోసం ప్రతి నియోజకవర్గంలో ఒక ఇంఛార్జ్ ను నియమించి నిరంతరం పర్యవేక్షించాంఎస్ఐఆర్ కోసం 119 నియోజకవర్గాలు,17 లోక్ సభ నియోజకవర్గాలకు ఇంఛార్జ్ ల నియమించాలి.
అసెంబ్లీ ఇంఛార్జ్ లు తప్పనిసరిగా నియోజకవర్గాల్లో ఉండాల్సిందే
ఇంఛార్జ్ లు కరెక్ట్ గా పనిచేస్తే ఒక్క ఓటు కూడా డిలీట్ కాకుండా చూడొచ్చు.
ఇంఛార్జ్ మంత్రులు ప్రతి 10 రోజులకు ఒక రోజు పార్టీ కార్యక్రమాల కోసం పూర్తిగా పనిచేయాలి
క్షేత్ర స్థాయికి వెళ్లి కార్యకర్తలను ఇంఛార్జ్ మంత్రులు కలవాలి.
నేను కూడా 10 రోజులకోసారి క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యకర్తలను కలుస్తాను
నెలలో మూడు రోజులు పార్టీ కార్యకర్తల కోసం సమయం ఇస్తా
పార్టీ కోసం పనిచేయాల్సిందే.
మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ప్రతి ఒక్కరు పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనాల్సిందే,నాతో పాటు ఎవరికి మినహాయింపు ఇవ్వొద్దు
మాజీ పీసీసీ అధ్యక్షుల సలహాలు,సూచనలు తీసుకోవాలి.)
దాదాపు గా నామినేటేడ్ పోస్టులను భర్తీ చేశాం
పార్టీ తరుపున ఇప్పుడు వేలాది మంది సర్పంచ్ లున్నారు,మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు ఉన్నారు
వలసలు పోయిన వారి ఓట్లు పోకుండా జాగ్రత్త పడాలి
పార్టీ నాయకులంతా సమన్వయం తో ముందుకు వెళ్లాలి.
నాయకులు క్షేత్రస్థాయికి వెళ్తేనే కార్యకర్తలు బూత్ స్థాయికి వెళ్తారు
రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలకు హైదరాబాద్ పరిధిలో బాధ్యత అప్పగించాలి
హైదరాబాద్ నగర పరిధిలోని 15 నియోజకవర్గాల్లో ఎస్ఐఆర్ పైన అసెంబ్లీల వారీగా సమావేశాలు పెట్టాలి. ఎస్ఐఆర్ పైన మహిళా కాంగ్రెస్ తరుపున క్లస్టర్ల వారీ గా సమావేశాలు నిర్వహించాలి.

కంటైనర్ను ఢీకొట్టిన డీసీఎం వ్యాన్ డీసీఎం డ్రైవర్ కు తీవ్ర గాయాలు

పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, మే 30 :

పిడుగురాళ్ల పట్టణంలోని పిల్లుట్ల రోడ్ ఎక్స్ జంక్షన్ వద్ద డీసీఎం వ్యాన్ కంటైనర్ ను వెనక నుండి ఢీకొనడంతో డీసీఎం డ్రైవర్ అందులో ఇరుక్కుపోయాడు. అతను బయటకు రాలేక రక్షించమని ఆర్తనాదాలు చేశాడు. అక్కడే రోడ్ పై ఉన్న తోటి లారీ డ్రైవర్లు, స్థానిక ప్రజలు, ప్రయాణికులు అందరూ కలిసి మానవత్వం చాటారు. సుమారు ఇరవై నిమిషాలు కష్టపడి మరొక లారీ సాయంతో డీసీఎం ముందు భాగానికి తాడు కట్టి లాగి అతన్ని బయటకు తీశారు. దీంతో డీసీఎం వ్యాన్ డ్రైవర్ కాలు పూర్తిగా తెగిపోయింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రు లను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నారు.

పెన్నానదిలో జేసీబీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు

సిద్ధవటం బ్యూరో ఉదయం ప్రతినిధి

సిద్ధవటం మండలంలోని మాచుపల్లి పెన్నానదిలో పట్టపగులే జేసీబీ యంత్రాలతో ఇసుక త్రవ్వకాలు కొనసాగిస్తున్నా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక రైతులు మాట్లాడుతూ తమకు రెవిన్యూ అధికారులు అనుమతి ఇవ్వడంతోనే జేసీబీ యంత్రం పెట్టి ఇసుకను తరలిస్తున్నామని వారు తెలిపారన్నారు. ఇసుకను పొలాల్లోకి తోలుకోకుండా మాచుపల్లి పెన్నానది నుంచి కడపకు తీసుకెళ్లి ఇసుక విక్రయిస్తున్నారన్నారు. రెవిన్యూ అధికారులు ఇసుక విక్రయించేందుకు కూడా అనుమతి ఇస్తారా అని స్థానికులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఒక వైపు పెన్నానదిలో భూగర్భ జలాలు అడగంటుతుండగా అధికారులు ఇసుక త్రవ్వకాలకు అనుమతి ఇవ్వడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇసుక త్రవ్వకాల వల్ల సమీపంలోని భూములు కోతకు గురయ్యే అవకాశం ఉందని బోర్లలో నీటి శాతం అడగంటే అవకాశం ఉందని వాపోతున్నారు. జిల్లా కలెక్టర్ స్పందించి అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ ఆకుల తిరుమల బాబు ను వివరణ కోరగా కొందరు రైతులు అర్జీలు పెట్టడం వల్ల ఇసుకను పొలాలకు తోలుకునేందుకు అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. అంతేగాని ఇసుకను తీసుకెళ్లి కడపలో విక్రయించుకోవడం నేరమన్నారు. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని ఇకపై విఆర్ఓ పర్యవేక్షణలో ఇసుకకు అనుమతి ఇస్తామని తహసీల్దార్ తెలిపారు.

ఉపాధి కూలీ హరిరాముడు మృతుడి కుటుంబానికి టీడీపీ నేతలు ఆర్థిక సహాయం...

కర్నూలు ఉదయం ప్రతినిధి

జిల్లా ఎరకత్వ గ్రామానికి చెందిన హరి రాముడు 37 శుక్రవారం ఉపాధి హామీ పనులు చేస్తూ ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయాడు. గ్రామస్తులు హుటాహుటిన హరి రాముడిని కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలకు తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే అతను మరణించాడని వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య రమాదేవి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. మరణ వార్త వినగానే టిడిపి నాయకులు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు ఎరకత్వ గ్రామానికి చేరుకొని బాధితుడి కుటుంబానికి పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. మృతుడి కుటుంబానికి టిడిపి ప్రభుత్వం అండగా ఉంటుందని పరామర్శించి ఉపాధి హామీ పనులు చేస్తూ కుప్పకూలిన హరి రాముడికి ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. హరి గ్రామంలో చురుకుగా ఉంటూ అందరితో కలిసి ఉండేవారని టిడిపి పార్టీలో చురుకుగా ఉండేవారని యుక్త వయసులో మృతి చెందడంతో తమ ఇంటికి పెద్ద దిక్కు లేకుండా పోయారని కుటుంబ సభ్యులు గ్రామస్తులు కంటతడి పెట్టారు. వారికి టిడిపి నేతలు తమకు అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘం అధ్యక్షుడు రంగస్వామి రెడ్డి, గ్రామ మహిళా అధ్యక్షురాలు సత్యమ్మ, యువ నాయకుడు జీవీ రాముడు, జిలానీ,చంద్ర,లింగన్న,కరీం, చాంద్ బాషా,హీరూ నాయక్, రవి నాయక్ టీడీపీ నాయకులు పాల్గొన్నారు...

ఎర్రకోట రాజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలకు అందరికీ ఆహ్వానం

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త యువనేత ఎర్రకోట రాజీవ్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించనున్న సేవా, కార్యక్రమాలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము.

ఎమ్మిగనూరు మండలం, గోనెగండ్ల మండలం మరియు నందవరం మండలాల నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ సంఖ్యలో బైక్ ర్యాలీ ద్వారా ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం వద్దకు చేరుకోవలెను

ఉదయం 10:30 గంటలకు ఎమ్మిగనూరు పట్టణంలోని ఎంజీ పెట్రోల్ బంక్ సర్కిల్ వద్ద నాయకులు, కార్యకర్తలు, యువత, అభిమానుల సమక్షంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ సమన్వయకర్త ఎర్రకోట రాజీవ్ రెడ్డి భారీ జన్మదిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొంటారు. ఉదయం 11:30 గంటలకు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. రాజీవ్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మాజీ శాసనసభ్యులు ఎర్రకోట చెన్నకేశవరెడ్డి స్వగృహం నందు రక్తదాన శిబిరం కేర్ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో మహా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయబడింది. కావున నాయకులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రాణదాతలుగా నిలవాలని విజ్ఞప్తి.పట్టణంలోని వివిధ అనాథాశ్రమాలు మరియు ఆశ్రయ కేంద్రాలలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించబడునుసేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అండగా నిలుస్తూ, ప్రజలతో మమేకమవుతున్న యువనేత ఎర్రకోట రాజీవ్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్క వైస్సార్సీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, యువకులు అందరూ కలిసి హాజరై విజయవంతం చేయవలసిందిగా మనస్ఫూర్తిగా కోరుతున్నాము. అని తెలిపారు

దివ్యాంగుల హక్కుల చట్టం అమలుకై, సామాజిక సంక్షేమాభివృద్ధి కై నిరంతర కృషి రాష్ట్ర దివ్యాంగుల కార్పోరేషన్ చైర్మన్ శ్రీ జి. నారాయణ స్వామి

ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి

ఎమ్మిగనూరు పట్టణంలో రాష్ట్ర "దివ్యాంగుల సాధికారత ఫోరం" (డిఈఎఫ్) అధ్యక్షులు బి సి నాగరాజు కార్యాలయంలో పత్రికా ముఖంగా మాట్లాడుతూ నంద్యాల జిల్లా టిడిపి పార్టీ మహానాడు అబ్జర్వర్ గా నంద్యాల కు విచ్చేసిన రాష్ట్ర "దివ్యాంగుల సంక్షేమ శాఖ / కార్పోరేషన్" చైర్మన్ శ్రీ గడుపూటి నారాయణ స్వామి గారిని రాష్ట్ర "డిఈఎఫ్" అధ్యక్షులు బి సి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎం. శివశంకర్ ల అధ్యక్షతన వివిధ ప్రాంతాలకు చెందిన డిఈఎఫ్ కార్యవర్గ సభ్యులు తదితరులు ఆరేంబి గెస్ట్ హౌస్ లో కలవడం జరిగిందని ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని మరియు దివ్యాంగులకు సంబంధించిన పలు సమస్యలు, ఇబ్బందులు పడుతున్న సాధక బాధలను అలాగే దివ్యాంగుల సామాజిక సంక్షేమాభివృద్ధి సాధికారతలో భాగంగా హక్కులు, రాయితీ, రిజర్వేషన్లు అమలు బడ్జెట్ కేటాయింపు, కొత్త పెన్షన్ లు మొదలైన ఎన్నో విషయాలు ఆయన దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వీటన్నింటినీ తప్పకుండా ఎన్డీఏ కూటమి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, దివ్యాంగులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరేలా చూస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఎఫ్ జిల్లా విభాగం నాయకులు ఎర్రిస్వామి, చెన్నయ్య, రంగన్న తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ అధికారులు పనితీరుపై అసంతృప్తి

సీఎంకు ఫిర్యాదు చేస్తానంటున్న ఎస్టి స్టేట్ చైర్మన్ బొజ్జిరెడ్డి

రంపచోడవరం మండలం. ఉదయం న్యూస్

రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీస్ లో పోలవరం నిర్వాసితులు సమస్యలు పైన ఐటీడీఏ కార్యాలయంలో రాష్ట్ర ఎస్టీ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 11 గంటలకు రావలసిన సంబంధించిన శాఖ అధికారులు మధ్యాహ్నం 12 అయినా ఎవరూ రాకపోవడంతో తీవ్రంగా మండిపడ్డారు ఎస్టి చైర్మన్ బొజ్జి రెడ్డి గిరిజన సమస్యలు పైన ఐటీడీఏ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అధికారులు ఎవరూ రాకపోవడంతో అక్కడ నుండి ఆయన నేరుగా తమ కార్యాలయానికి బయలుదేరారు. 12 గంటలకు ఐటీడీఏ కార్యాలయానికి వచ్చిన ప్రాజెక్ట్ అధికారి వారిని రాష్ట్ర ఎస్టీ చైర్మన్ బొజ్జిరెడ్డి నిలదీశారు. అధికారులు ఎవరు సమయానికి రావడం లేదనీ గిరిజన సమస్యలు గాలికి వదిలేసారని తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులు తీరుపై ఫిర్యాదు చేయడం జరుగుతుందన్నారు. ఆయన అక్కడ నుండి బయలుదేరి తమ కార్యాలయానికి వెళ్ళిపోయారు

త్వరలో ప్లాస్టిక్ కరెన్సీ నోట్లు- రిజర్వ్ బ్యాంక్

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల

తడిసినా, మడతపెట్టినా దెబ్బతినవు.. చిరిగిపోవు
నకిలీ నోట్లకు చెక్‌పెట్టేలా ప్రత్యేక భద్రతా ఫీచర్లు
ఎక్కువ కాలం మన్నిక.. ముద్రణ వ్యయం అదా
ఇప్పటికే కసరత్తు ముమ్మరం చేసిన రిజర్వు బ్యాంకు (RBI)

సరికొత్త ప్లాస్టిక్ నోట్ల ప్రత్యేకతలుసాధారణ కాగితపు నోట్లతో పోలిస్తే ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లు ఎంతో ఆధునికమైనవి మరియు మన్నికైనవి. మన్నిక: ఈ నోట్లు నీటిలో తడిసినా, అనుకోకుండా మడతలు పడినా పాడవవు. సాధారణంగా కాగితపు నోట్లు చిరిగిపోయినట్లు ఇవి అంత సులభంగా చిరిగిపోవు.

?? నకిలీ నోట్ల నియంత్రణ: కరెన్సీ నకిలీల నిరోధానికి ఈ నోట్లలో అత్యాధునిక సాంకేతికతతో కూడిన ప్రత్యేక భద్రతా ఫీచర్లను (రావఖబతీత్ఎ ఖీమఖ్బతీవం) పొందుపరుస్తున్నారు.

?? పర్యావరణ హితం ఉ వ్యయ నియంత్రణ: ఇవి ఎక్కువ కాలం మనుగడలో ఉండటం వల్ల పదే పదే కొత్త నోట్లను ముద్రించాల్సిన అవసరం తగ్గుతుంది. దీనివల్ల కేంద్ర ప్రభుత్వానికి మరియు ఆర్‌బీఐకి ముద్రణ వ్యయం భారీగా ఆదా అవుతుంది. ఆర్‌బీఐ (=దీ×) ముమ్మర కసరత్తుఈ సరికొత్త ప్లాస్టిక్ నోట్లను మార్కెట్లోకి తీసుకురావడానికి భారత రిజర్వు బ్యాంకు ఇప్పటికే అంతర్గత కసరత్తును వేగవంతం చేసింది. నివేదికల ప్రకారం, 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక ప్రణాళికల్లో భాగంగా కరెన్సీ నిర్వహణలో మార్పులపై ఆర్‌బీఐ దృష్టి పెట్టింది. దేశవ్యాప్తంగా ప్లాస్టిక్ నోట్లను ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టేందుకు అనువైన వాతావ్రియ పరిస్థితులు, ప్రజల వినియోగ తీరుపై నిపుణుల కమిటీలతోఅధ్యయనం చేయిస్తోంది. ఏయే నోట్లు మొదట రానున్నాయి?ప్రారంభ దశలో భాగంగా నిత్యం ప్రజల్లో ఎక్కువగా చలామణి అయ్యే చిన్న నోట్లను ప్లాస్టిక్ రూపంలో తీసుకురావాలని భావిస్తున్నారు. రూ. 10, రూ. 20, రూ. 50 నోట్లను ప్రయోగాత్మకంగా ప్లాస్టిక్ (పాలిమర్) నోట్లుగా మార్చే అవకాశం ఉంది. ఈ ప్రయోగం విజయవంతమై, ప్రజల నుంచి సానుకూల స్పందన వస్తే.. ఆ తర్వాత విడతల వారీగా రూ. 200, రూ. 500 వంటి పెద్ద నోట్లలోనూ ప్లాస్టిక్ కరెన్సీని ప్రవేశపెట్టేందుకు వీలుంటుందని అధికారులు భావిస్తున్నారు.

మహానాడు గ్రాండ్ సక్సెస్.. నాగలదిన్నె గ్రామ నాయకులకు ఘన సత్కారం

నందవరం (ఉదయం న్యూస్)

నాగలదిన్నె గ్రామంలో జరిగిన ఇటీవల క్లస్టర్ -1 పరిధిలో డిజిటల్ మహానాడు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఇందుకు నాగలదిన్నె గ్రామం టీడీపీ నాయకులకు మండల టీడీపీ అధ్యక్షుడు కాసీంవలి, క్లస్టర్ ఇంచార్జ్ కురువ వీరేష్, కో -క్లస్టర్ సుదీర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం జరిగింది. ఈ సందర్భంగా పూలచింత టిడిపి నాయకుడు బండేగురుస్వామి, నాగలదిన్నె గ్రామ నాయకులు డా. ఈరన్న, జబ్బార్, తిమ్మప్ప, శాంతన్న, రవి, కిషోర్, గౌస్, మునాఫ్,వీరేష్, వడ్డే శీనులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాసీంవలి మాట్లాడుతూ... ఎమ్మెల్యే బివి జయ నాగేశ్వర రెడ్డి గారి ఆదేశాల మేరకు క్లస్టర్ -1 పరిధిలో మహానాడును విజయవంతం చేసిన నాగలదిన్నె టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు మిగతా గ్రామాల టిడిపి నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్తమాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, ఉదయ్ గౌడ్, వెంకటప్ప, సామెల్, కృష్ణ, సత్యారెడ్డి, మిట్టసోమాపురం వీరాజవీరేష్, కృష్ణ, జయరామ్, హనుమంతు తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిపై కూటమినేత కన్ను..... జెసిబి లతో చదును...

అడ్డుకున్న రెవెన్యూ అధికారులు...

కూటమి అధికారంలోకి రాగానే కొందరు స్థానిక నాయకులు రెచ్చిపోతున్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకునేందుకు బరితెగిస్తున్నారు. తాజాగా తిరుపతి జిల్లా ఏర్పేడు మండలంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించేందుకు ఓ కూటమినేత చేసిన ప్రయత్నం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఏర్పేడు మండలం పెనుమల్లం గ్రామ రెవెన్యూ రికార్డుల ప్రకారం. రావిళ్ళ వారి కండ్రిగ గ్రామ సర్వేనెంబర్ 197/1 లో సుమారు 4.05 ఎకరాల అనాధీనం భూమి ఉంది. ఈ భూమి విలువ మార్కెట్లో కోట్ల రూపాయలు పలుకుతుంది. అయితే ప్రభుత్వ భూమిపై స్థానిక నేత రావిళ్ళ వారి కండ్రిగ బూత్ ఇంచార్జ్ కన్నేశారు. అధికార పార్టీ అండదండలు చూసుకుని ఎటువంటి అనుమతులు లేకుండా బుధవారం ఉదయం జెసిబి యంత్రాలతో ఆ అనాధీనం భూమిని చదును చేయడం ప్రారంభించారు.

రంగంలోకి దిగిన రెవెన్యూ అధికారులు:....

ప్రభుత్వ భూమిలో అక్రమంగా జెసిబి లు పెట్టి చదును చేస్తుండడాన్ని గమనించిన స్థానిక గ్రామస్తులు వెంటనే స్పందించారు. ఈ అక్రమ అక్రమనపై ఏర్పేడు మండల తాసిల్దార్ కు చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుతో తక్షణమే స్పందించిన రెవెన్యూ యంత్రాంగం.. స్థానిక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ను ఘటన స్థలానికి పంపించారు.

రావిల్ల వారి కండ్రిగ చేరుకున్న విఆర్ఓ.. అక్రమంగా సాగుతున్న భూమి చదును పనులను అక్కడికక్కడే అడ్డుకున్నారు. జెసిబి వాహనాన్ని నిలిపివేయించి అక్కడి నుండి పంపించి వేశారు. ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్థానికుల డిమాండ్...

అధికార బలం చూసి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ ఆస్తులను ఆక్రమించుకోవాలని చూస్తే ఇలాంటి నాయకులపై ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఈ భూమి చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసి ప్రభుత్వ సూచిక బోర్డులను నాటాలని పెనుమల్లం గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

చివరికు మనిద్దరమే..... ఉంటాం.. అనే కొటేషన్ ప్రతి భార్య భర్తకు వర్తిస్తుంది ఆలోచించండి

ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల

కూతుళ్లు తమ ఇళ్లకు వెళ్లిపోతారు... కొడుకులు తమ కుటుంబాల్లో నిమగ్నమవుతారూ.. ..... చివరికి ఒకరికి ఒకరం మనం మాత్రమే.... మిగిలిపోతాం. 1. ఏం చెప్పుకోవాలనుకుంటే ఇప్పుడే చెప్పుకుందాం... 2. ఏం చేయాలనుకుంటే ఇప్పుడే చేద్దాం... ఎందుకంటే ఒకరి కళ్లజోడు...., ఒకరి కర్ర వెతకడానికి... చివరికి మనిద్దరమే ఉంటాం. 3. నేను కోపంగా ఉంటే నువ్వు నన్ను శాంతింపజేయి... నువ్వు కోపంగా ఉంటే నేను నిన్ను శాంతింపజేస్తాను...

4. ఒకరిని ఒకరం ప్రేమగా చూసుకోవడానికి... చివరికి మనిద్దరమే ఉంటాం.

5. మోకాళ్లు నొప్పి పెట్టినప్పుడు... నడుము వంగకపోయినప్పుడు... ఒకరి కాళ్ల గోర్లు కత్తిరించడానికి కూడా... చివరికి మనిద్దరమే ఉంటాం.

6. ప్రతి ఉదయం... శ్వాస నడుస్తుందా లేదా అని... ఒకరి గుండె చప్పుడిని ఒకరం చూసుకునేందుకు... చివరికి మనిద్దరమే ఉంటాం. 7. విడిపోవాల్సిన రోజు వచ్చినప్పుడు... "ధైర్యంగా ఉండు" అని చెప్పడానికి కూడా..... చివరికి మనిద్దరమే ఉంటాం.

నేడు పదవీ విరమణ పొందనున్న ఎంపీడీఓకు ఘన సన్మానం.

42 సంవత్సరాలు సర్వీసు విజయవంతంగా పూర్తిచేసుకున్న ఎంపీడీఓ విజయలలిత.

ఘనంగా సన్మానించిన వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు.

హోళగుంద,ఉదయం న్యూస్:

నేడు పదవి విరమణ పొందనున్న మండల అభివృద్ధి అధికారిణి విజయలలితను శనివారం మండల ఎంపీపీ నూర్జహాన్ బీ అధ్యక్షతన మండల స్థాయి వివిధ శాఖల అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు,సచివాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ మండల అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. మండల అభివృద్ధి అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన సంవత్సరన్నర సంవత్సరాల కాలంలో మండలంలో చేసిన అభివృద్ధి అపారమైనదన్నారు. మరియు ఎంపీడీఓ విజయలలిత ఎంతో మహోన్నతమైన వ్యక్తిత్వం గల మనిషి అని ఇలాంటి వ్యక్తులు సమాజంలో అరుదుగా ఉంటారని ప్రశంసించారు. అనంతరం ఎంపీడీఓ విజయలలిత మాట్లాడుతూ మండల ప్రజలు,ప్రజా ప్రతినిధుల,వివిధ శాఖల అధికారుల సహకారంతోనే తాను పదవీ కాలాన్ని విజయవంతంగా పూర్తి చేశానని ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి వివిధ శాఖల అధికారులు,ఎంపీటీసీలు,పంచాయతీ అభివృద్ధి అధికారులు,సచివాలయం సిబ్బంది,ప్రజా ప్రతినిధులు,శ్రేయోభిలాషులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు.

హెళగుంద, ఉదయం న్యూస్:

మండల కేంద్రంలో స్థానిక 3 కిలోమీటర్ల దూరంలో ఉన్న శ్రీ అగ్రహారం ఆంజనేయ స్వామి,కోట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సందర్భంగా స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. ముందుగా ఉదయం నుంచి స్వామివారికి జలభిషేకం,పంచామృత అభిషేకం,బిల్వార్చన,ఆకుపూజ ,దేవునికి పెద్ద ఎత్తున పూల మాలతో అలంకరించారు. అలాగే భక్తులు అనుకున్న మొక్కుబడులు తీర్చుకున్నారు. దేవాలయనీకి వచ్చిన భక్తులకు అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైశ్య హాస్టల్ లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం .

కరీంనగర్ జిల్లా ప్రతినిధి : ఉదయం న్యూస్ , మే 30 :

కరీంనగర్ జిల్లా కేంద్రంలో వాసవి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైశ్య హాస్టల్ నందు 2025-26 విద్యా సంవత్సరానికి కరీంనగర్ జిల్లా కేంద్రంలో ఇంటర్ మరియు ఇతర కోర్సులు చదువుకునే వైశ్య విద్యార్థులకు ప్రవేశాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నా మనీ వైశ్య హాస్టల్ చైర్మన్ కటకం భూమయ్య తెలిపారు . జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న వైశ్య హాస్టల్ లో చేరాలనుకున్న విద్యార్థులు సకాలంలో ప్రవేశములు పొందాలని ఈ సందర్భంగా తెలిపారు .ఈ హాస్టల్లో విద్యార్థులందరికీ ఉచిత వసతి తో పాటు ఉదయం టీ ,టిఫిన్ , మధ్యాహ్నం మరియు రాత్రి భోజన వసతి కూడా కలదని , అలాగే సాయంత్రం నాలుగు గంటలకు టి వసతి కూడా కలిపిస్తున్నామన్నారు. హాస్టల్లో చేరగోరే విద్యార్థులు కటకం భూమయ్య , చైర్మన్ సెల్ నెంబర్ : 98484 11 816 లో సంప్రదించాలని కోరారు.

డిజిటల్ మహానాడు (మినీ మహానాడు)విజయవంతం

హోళగుంద ఉదయం న్యూస్

మండల పరిధిలోని క్లస్టర్-2 పరిధిలో నిర్వహించిన డిజిటల్ మహానాడు (మినీ మహానాడు) కార్యక్రమం అశేష జనవాహిని మధ్య అత్యంత వైభవంగా, ఘన విజయం సాధించింది. ఈ కార్యక్రమ విజయవంతానికి ఆర్థికంగా, మేధోపరంగా సహకరించిన ప్రతీ ఒక్కరికీ క్లస్టర్ 2 ఇంచార్జ్ వీరేంద్ర హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినీ మహానాడు నిర్వహణకు తమ వంతు విరాళాలు అందించి అండగా నిలిచిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులకు మరియు ముఖ్య నేతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఇందులో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు రాజా పంపన్న గౌడ్,ఎల్.ఎల్.సి డి.సి చైర్మన్ మిక్కిలినేని వెంకట శివప్రసాద్,టిడిపి సీనియర్ నాయకులు సి.హెచ్. శేషగిరి,మండల ప్రధాన కార్యదర్శి గోవిందు గౌడ్,జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబ్దుల్ సుబాన్, టిడిపి సీనియర్ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున,మండల కార్యదర్శి రైస్ మిల్ మురళి,టిడిపి సీనియర్ నాయకులు బి.జె.పంపాపతి,బాగోడి రాము,42వ బూత్ ఇంచార్జ్ మల్లి,తెలుగు యువత అధ్యక్షుడు బకాడి వీరేష్,కో-కన్వీనర్ జాకీర్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమం ఇంతటి ఘనవిజయాన్ని సొంతం చేసుకోవడానికి అహర్నిశలు శ్రమించి, ప్రత్యేక కృషి చేసిన కో-క్లస్టర్ ఇంచార్జ్, యూనిట్ ఇంచార్జ్, కో-యూనిట్ ఇంచార్జ్, బూత్ కన్వీనర్లు మరియు కో-కన్వీనర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా కార్యక్రమానికి భారీగా తరలివచ్చి జయప్రదం చేసిన టీడీపీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు, వివిధ హోదాలలో ఉన్న ప్రజాప్రతినిధులకు, మరియు నారా చంద్రబాబు నాయుడు గారి, లోకేష్ గారి అభిమానులకులి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

సెన్సెక్స్ 1092 పాయింట్లు డౌన్

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. మధ్యాహ్నం వరకు స్వల్ప లాభాల్లో ట్రేడయ్యాయి. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం విషయంలో అనిశ్చితి, ఎఫ్ఐఐల విక్రయాలు కొనసాగుతుండటం సూచీలపై ప్రతికూల ప్రభావం చూపింది. దీంతో సెన్సెక్స్ ఇంట్రాడే గరిష్ఠాల నుంచి 1300 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23,550 దిగువన ముగిసింది. మదుపర్ల సంపద రూ.5 లక్షల కోట్లు క్షీణించి రూ.466 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 75,988.51 (క్రితం ముగింపు 75,867.80) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడే 76,220.02 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. ఆఖర్లో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొంది. దీంతో 74,589.11 పాయింట్ల వద్ద కనిష్ఠానికి చేరింది. చివరికి 1092.06 పాయింట్ల నష్టంతో 74,775.74 వద్ద ముగిసింది. నిఫ్టీ 359.40 పాయింట్ల నష్టంతో 23,547.75 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.05గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఎల్అండ్‌టీ, ఇన్ఫోసిస్ షేర్లు మిగిలిన షేర్లు నష్టపోయాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండిగో, ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 91.40 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4530 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

ఫైనల్‌కు దూసుకెళ్లిన గుజరాత్

శతకంతో చెలరేగిన శుభ్‌మన్ గిల్..

ముల్లాన్‌పుర్: ఐపీఎల్-19 సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. క్వాలిఫయర్-2లో రాజస్థాన్ రాయల్స్‌పై ఆ జట్టు 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ ఓటమితో రాజస్థాన్ ఇంటిబాట పట్టింది. ఈ నెల 31న అహ్మదాబాద్ వేదికగా ఆర్సీబీ, గుజరాత్ మధ్య ఫైనల్ పోరు జరగనుంది. ఐపీఎల్ ఫైనల్ చేరడం గుజరాత్‌కు ఇది మూడో సారి. తొలుత బ్యాటింగ్ చేసిన రాజస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 214 పరుగులు చేసింది. వైభవ్ సూర్యవంశీ మరోసారి శతకం చేసే అవకాశాన్ని మిస్ చేసుకున్నాడు. అనంతరం ఛేదనలో గుజరాత్ టైటాన్స్ 18.4 ఓవర్లలో మూడు వికెట్లు నష్టపోయి 219 పరుగులు సాధించింది. గుజరాత్ బ్యాటర్లలో శుభ్‌మన్ గిల్ (104; 53 బంతుల్లో 15 ఫోర్లు 3 సిక్స్‌లు) సెంచరీతో సత్తా చాటాడు. సాయి సుదర్శన్ (58; 32 బంతుల్లో 8 ఫోర్లు, 1 సిక్స్) హాఫ్ సెంచరీ సాధించాడు. వీరిద్దరూ గుజరాత్‌కు చక్కటి ఆరంభాన్ని ఇచ్చారు. వాషింగ్టన్ సుందర్ 16 పరుగులు చేశాడు. జోస్ బట్లర్ 9లి, రాహుల్ తెవాతియా 17 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. రాజస్థాన్ రాయల్స్ బౌలర్లలో జోఫ్రా ఆర్చర్, నాంద్రే బర్గర్, బ్రిజేశ్ శర్మ తలో వికెట్ తీసుకున్నారు. అంతకు ముందు రాజస్థాన్

రాయల్స్ బ్యాటర్లలో వైభవ్ సూర్యవంశీ (96; 47 బంతుల్లో 8 ఫోర్లు, 7 సిక్స్‌లు) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. జడేజా (45; 35 బంతుల్లో

5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. ఫెరీరా (38; 11 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) వేగంగా పరుగులు రాబట్టాడు. యశస్వి జైస్వాల్ (1), ధ్రువ్ జురేల్ (7), రియాన్ పరాగ్ (11) బ్యాటింగ్‌లో విఫలమయ్యారు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో కగిసో రబాడ, జాసన్ హోల్డర్ చెరో 2, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ తలో వికెట్ తీసుకున్నారు.

లఖ్‌నవూ కెప్టెన్సీ నుంచి వైదొలిగిన రిషభ్ పంత్

ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్ ఘోరంగా విఫలమైంది. మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం నాలుగు మ్యాచ్‌లో గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడుగున పడిపోయింది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ సీజన్‌లో లఖ్‌నవూ (ఝూ+)కు సారథ్యం వహించిన రిషభ్ పంత్ కెప్టెన్సీ నుంచి వైదొలిగాడు. ఈ మేరకు ఫ్రాంఛైజీ 'ఎక్స్' వేదికగా ప్రకటన చేసింది. "కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పించాలని రిషభ్ పంత్ చేసిన అభ్యర్థనను ఫ్రాంఛైజీ మర్యాదపూర్వకంగా అంగీకరించింది. ఈ మార్పు తక్షణమే అమల్లోకి వస్తుంది. ఇలాంటి నిర్ణయం తీసుకోవడం అంత సులభమేమీ కాదు. కెప్టెన్‌గా పంత్ ఇప్పటివరకు ఫ్రాంఛైజీకి గొప్పగా సేవలందించాడు" అని రాసుకొచ్చింది. ప్రస్తుత పరిస్థితుల్లో జట్టును అత్యుత్తమ ప్రమాణాలతో పునర్నిర్మించడంపై తాము దృష్టి పెట్టినట్లు తెలిపింది. 2025 ఐపీఎల్ మెగా వేలంలో పంత్‌ను లఖ్‌నవూ ఫ్రాంఛైజీ ఏకంగా రూ.27 కోట్లతో దక్కించుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచి ఈ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే, పంత్ సారథ్యంలో లఖ్‌నవూ రెండు సీజన్‌లలో కలిసి కేవలం 10 మ్యాచ్‌లో గెలవడం గమనార్హం. 2025 సీజన్‌లో ఈ జట్టు ఆరు విజయాలతో ప్లేఆఫ్స్‌కు కూడా చేరుకోలేకపోయింది. ఇక, బ్యాటింగ్ పరంగానూ పంత్ ఆకట్టుకోలేకపోయాడు. గత సీజన్‌లో మొత్తం 14 మ్యాచ్‌ల్లో కేవలం 269 పరుగులు చేసిన అతడు.. ఈ ఏడాది మొత్తంగా 312 పరుగులు సాధించాడు.

సంక్షేమ పథకాలకు డిజిటల్ కరెన్సీ

వార్షిక నివేదికలో ఆర్‌బీఐ

ముంబయి: సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ పైలట్ ప్రాజెక్ట్‌ను మరింత విస్తరించాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యోచిస్తోంది. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిటైల్ రంగానికీ విస్తరించాలని భావిస్తోంది. ఫైనాన్షియల్ అసెట్ టోకనైజేషన్‌కు ఉన్న అవకాశాలనూ పరిశీలించాలని ఆర్‌బీఐ యోచిస్తోంది. తద్వారా సీబీడీసీ పైలట్ ప్రాజెక్ట్‌లో మరింత మందిని భాగస్వాములను చేయాలనుకుంటోంది. ఈ మేరకు ఆర్‌బీఐ తన వార్షిక నివేదికలో ఈ అంశాన్ని పొందుపరిచింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో గుజరాత్, పుదుచ్చేరి, చండీగఢ్‌లలో నగదు బదిలీ పథకాల కింద డిజిటల్ కరెన్సీని ప్రయోగాత్మకంగా పరిశీలించినట్లు ఆర్‌బీఐ వెల్లడించింది. ప్రజా పంపిణీ వ్యవస్థ లబ్ధిదారులకూ ఆహార సబ్సిడీని సీబీడీసీ ద్వారా అందించారు. లబ్ధిదారులు ఆ నిధులను రేషన్ షాపులు, ఎంపిక చేసిన వ్యాపారుల వద్ద వస్తువుల కొనుగోలుకు మాత్రమే ఉపయోగించేలా చూశారు. దీన్ని మరింత విస్తరించాలని భావిస్తోంది. పశ్చిమాసియా రూపంలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, పెరిగిన ఇంధన ధరలు, సప్లయ్ చైన్ అవరోధాలు ఉన్నా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశ వృద్ధికి ఢోకా లేదని ఆర్‌బీఐ పేర్కొంది. పటిష్ఠమైన స్థూల ఆర్థిక పునాదులు బలంగా ఉండడమే దీనికి కారణమని తన వార్షిక నివేదికలో తెలిపింది. కార్పొరేట్, బ్యాంకింగ్ రంగాల బలోపేతమైన బ్యాలెన్స్ షీట్లు, ప్రభుత్వ మూలధన వ్యయం కారణంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి సానుకూలంగా ఉండనుందని తెలిపింది. వివిధ వాణిజ్య భాగస్వాములతో కుదుర్చుకున్న ఒప్పందాలు కూడా వృద్ధికి దన్నుగా నిలవనున్నాయని అభిప్రాయపడింది. 2025-26 ఆర్థిక సంవత్సరంలో భారత్ 7.6 శాతం వృద్ధి రేటును నమోదు చేసి, ప్రపంచంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని ఆర్‌బీఐ గుర్తు చేసింది. 2026-27లో వ్యవసాయ రంగం నైరుతి రుతుపవనాలపై ఆధారపడి ఉంటుందని అంచనా వేసింది. ఎల్‌నినో కారణంగా పంటల దిగుబడిపై ప్రభావం ఉన్నా.. రుతు పవనాల ప్రయాణంలో హిందూ మహాసముద్రంలో ఏర్పడే డైపోల్ ద్వారా ప్రతికూల ప్రభావాన్ని అధిగమించొచ్చని పేర్కొంది.

ట్రిలియన్ డాలర్లకు చేరువలో ఆంథ్రోపిక్..

కృత్రిమమేధ సంస్థలు ఇప్పుడు ఇన్వెస్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్నాయి. తాజాగా ఏఐ స్టార్టప్ ఆంథ్రోపిక్ మార్కెట్ విలువ ట్రిలియన్ డాలర్లకు చేరువైంది. తాజాగా 65 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణ సమయంలో కంపెనీ విలువను ఇన్వెస్టర్లు 965 బిలియన్ డాలర్లుగా లెక్కగట్టారు. ఈ ఫండింగ్ విషయాన్ని గురువారం ప్రకటించారు. ఆల్టిమీటర్ క్యాపిటల్, డ్రాగోనీర్, గ్రీనోక్స్, సెక్వోయా క్యాపిటల్ వంటి సంస్థలు నిధులిచ్చిన జాబితాలో ఉన్నాయి. ఈ సంస్థలు ఒక్కోటీ రెండు బిలియన్ డాలర్ల చొప్పున ఆంథ్రోపిక్‌లో పెట్టుబడులు పెట్టినట్లు తెలుస్తోంది. సెక్వోయా మాత్రం దీనిపై స్పందించేందుకు ఇష్టపడలేదు. ఈ విడతలో కూడా గూగుల్ సంస్థ నుంచి భారీగానే పెట్టుబడులు అందాయి. ఇప్పటికే ఆంథ్రోపిక్‌లో 40 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెడతానని ఈ టెక్ దిగ్గజం ప్రకటించింది. అమెజాన్ 5 బిలియన్ డాలర్ల నిధులను సమకూర్చినట్లు తెలుస్తోంది. శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, మైక్రాన్ టెక్నాలజీ, ఎస్‌కే హైనిక్స్‌లు కూడా ఇన్వెస్టర్ల జాబితాలో ఉన్నాయి. కృత్రిమ మేధకు సంబంధించిన రంగాల్లోని సంస్థల మార్కెట్ విలువ భారీగా పెరుగుతోంది. ఇటీవలే చిప్‌ల తయారీ కంపెనీలు శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, మైక్రాన్ టెక్నాలజీ, ఎస్‌కే హైనిక్స్‌లు ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను తాకాయి. ఇదిలా ఉండగా.. క్లాడ్ ఓపస్ 4.8 మోడల్‌ను ఆంథ్రోపిక్ తాజాగా అందుబాటులోకి తెచ్చింది. ఇక మిథోస్ శ్రేణి ఏఐని వినియోగదారులకు కొన్ని వారాల్లో అందుబాలోకి తెస్తామని ఈ కంపెనీ ప్రకటించింది. అయితే దీనికి సంబంధించిన కచ్చితమైన వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. మిథోస్ తన అత్యాధునిక సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలతో పలు సాఫ్ట్‌వేర్‌లలో ఏళ్లతరబడి ఉన్న బగ్‌లను వేగంగా కనుగొని.. వాటిని వాడుకొనే మార్గాలను చెప్పింది. దీంతో అమెరికాలోని చాలా టెక్ దిగ్గజ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ల విషయంలో అప్రమత్తమయ్యాయి. అగ్రరాజ్య ప్రభుత్వం ఒత్తిడితో మిథోస్ విడుదలను ఆంథ్రోపిక్ వాయిదా వేసుకొంది. మరోవైపు, ప్రాజెక్ట్ గ్లాస్‌వింగ్ పేరిట మిథోస్‌ను వాడి టెక్ దిగ్గజాల్లో సాఫ్ట్‌వేర్‌లను సరిచేసే పని మొదలుపెట్టారు.

ఎల్ఐసీ షేర్లు 50 శాతం పడ్డాయా?

ప్రభుత్వరంగ బీమా సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ షేర్లు శుక్రవారం నాటి ట్రేడింగ్ సెషన్‌లో 50 శాతం మేర క్షీణించినట్లు కనిపిస్తోంది. వాస్తవానికి ఎల్ఐసీ బోనస్ ఇష్యూ సంగతి తెలీని వారు ఈ మార్పు చూసి ఒక్కసారిగా అవాక్కయ్యారు. శుక్రవారం నుంచి బోనస్ షేర్ల జారీ షేరు విలువలో ప్రతిఫలించడమే ఇందుకు కారణం. బుధవారం మార్కెట్ ముగిసే సమయానికి ఎన్ఎస్ఈలో ఎల్ఐసీ షేరు విలువ రూ.830గా ఉంది. బోనస్ షేరు వల్ల విలువ సగమైంది. ఈ క్రమంలోనే శుక్రవారం మార్కెట్ ప్రారంభంలో రూ.417.60 వద్ద ప్రారంభమైంది. తర్వాత ఒక శాతం నష్టంతో రూ.411 వద్ద మగిసింది. అంటే నష్టపోయింది ఒక శాతం లోపే. కానీ, 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లు జారీ చేయడం వల్ల స్టాక్ ధరలో పెద్ద మొత్తంలో నష్టపోయినట్లు కనిపించింది. మే 29 నాటికి ఎల్ఐసీ షేర్లు ఉన్నవారికి 1:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను జారీ చేయాలని ఎల్ఐసీ నిర్ణయం తీసుకుంది. రూ.10 ముఖవిలువ కలిగిన ఒక్కో ఈక్విటీ షేరు కలిగిన వాటాదార్లకు అదనంగా రూ.10 ముఖ విలువ కలిగిన మరో ఈక్విటీ షేరును బోనస్‌గా జారీ చేస్తామని ప్రకటించింది. ఇందుకోసం 2025 డిసెంబరు 31 నాటికి ఎల్ఐసీ వద్ద ఉన్న రూ.6,325 కోట్ల నిల్వలు, మిగులు నిధులతో ఈ బోనస్ ఇష్యూను పూర్తి చేయనున్నట్లు ఎక్స్ఛేంజీలకు గతంలో ఎల్ఐసీ సమాచారం ఇచ్చింది. దీనివల్ల కంపెనీ షేర్ల సంఖ్య పెరగడమే కాకుండా.. రిటైల్ మదుపర్లను ఆకర్షించడానికి ఉపయోగపడుతుంది. షేర్ల సంఖ్య పెరిగినంత మాత్రాన కంపెనీ మార్కెట్ విలువలో ఎలాంటి మార్పు ఉండదు.

దేవా ధర్మాదాయ శాఖలో రాయలసీమ జోన్ ఉప కమిషనర్ గా విధులు నిర్వహిస్తున్న .వి.గురు ప్రసాద్ పదవి విరమణ కార్యక్రమం కర్నూలు జిల్లాలో కన్నుల పండుగ గా జరిగింది .దృశ్యమాలిక



Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.